
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



## విలేకరులుకావలెను

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉన్న "వార్తా ప్రభ" తెలుగు దిన పత్రిక కు జర్నలిజంపై ఆసక్తి, ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉన్న వారు అసెంబ్లీ వారీగా విలేకరులుగా పని చేయుటకు కావలెను. జర్నలిజం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు బయోడేటా తో ఈ కింది నెంబర్ లో సంప్రదించగలరు.

సెల్ : 9347993188



సంపుటి : 23 | సంచిక : 69 | ది.18-5-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-




# తెలుగు రాష్ట్రాల్లో వచ్చే 5 రోజులు భారీ వర్షాలు..



**విజయవాడ, మే 17 (వార్తాప్రభ) :** ఎండలతో సతమతం అయిన తెలుగు రాష్ట్రాల ప్రజలకు వరణుడు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాడు. ఒక్కసారిగా కురుస్తున్న భారీ వర్షాలతో కాస్త చల్లబడుతున్నారు. అయితే, వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు మరో అలర్ట్ జారీ చేసింది. రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు పడుతాయని ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ద్రోణి ఏర్పడటం వలన ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వం-ష్ం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని, ఆ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

**ఏపీలోని ఈ ప్రాంతాలకు వర్ష సూచన..** ఆంధ్రప్రదేశ్‌లో తీర ప్రాంత జిల్లాలతో పాటు.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, సత్యసాయి జిల్లో ఇవాళ్టి నుంచి 5 రోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడి భారీ వర్షం పడే ఛాన్స్ ఉంది. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**తెలంగాణలోనూ భారీ వర్షాలు..** తెలంగాణలోనూ రానున్న 5 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ చెప్పింది. ఇవాళ్టి నుంచి 5 రోజుల పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, వరంగల్, హన్మకొండ, జనగాం, మహబూబాబాద్, సిద్దిపేట, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలర్ట్ చేసింది.

# రాహుల్‌ను మీ చేతుల్లో ఉంచా..
## రాయ్‌బరేలీ ఓటర్లతో సోనియా

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ శుక్రవారం నాడు రాయ్‌బరేలీ ప్రజలకు ఉద్వేగభరితమైన విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీకి వారు తన పట్ల చూపిన ప్రేమ, ఆప్యాయతలను అందించాలని కోరారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తన కుమారుడిని ప్రజలకు అప్పగిస్తున్నట్లు అన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రియాంక గాంధీ వాద్రా, రాహుల్ గాంధీలతో కలిసి రాయ్‌బరేలీలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ.. "నా జీవితమంతా మీ ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోయింది. మీ ప్రేమ నన్ను ఒంటరిగా భావించనీయదు. మీరు నాకు అన్నీ ఇచ్చారు.



**న్యూఢిల్లీ,మే 17 (వార్తాప్రభ) :** నా కొడుకును మీకు అప్పగిస్తున్నాను. మీరు నన్ను మీ స్వంతంగా భావించినట్లే, రాహుల్‌ను మీ స్వంతంగా పరిగణించండి. రాహుల్ మిమ్మల్ని నిరాశపరచడు" అని భావద్వేగ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్‌పై పోటీ చేస్తున్నారు. సోనియాగాంధీ రాజ్యసభకు వెళ్లడానికి ముందు రెండు దశాబ్దాల పాటు ఈ స్థానం నుండి గెలిచారు. రాయ్‌బరేలీ ప్రజలు తనకు 20 ఏళ్ల పాటు ఎంపీగా సేవలందించే అవకాశం కల్పించడమే తన జీవితంలో అతిపెద్ద ఆస్తి అని గాంధీ అన్నారు. రాయ్‌బరేలీ తన కుటుంబమని, అదే విధంగా అమేథీ కూడా తన ఇల్లు అని పేర్కొన్న గాంధీ, "నా జీవితంలోని సున్నితమైన జ్ఞాపకాలు, కుటుంబ మూలాలు గత 100 సంవత్సరాలుగా ఈ మట్టితో ముడిపడి ఉన్నాయి. అని అన్నారు. కాగా, ర్యాలీని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ౌ% జూన్ 4న ప్రభుత్వం ఏర్పడుతుందని, జూలై 4న లక్షలాది కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ? 8,500 జమ అవుతుందన్నారు. ఒకసారి కాదు, తరువాతి నెలల్లో కూడా" అని అన్నారు. భారతదేశంలో కోటి మందిని కోటీశ్వరులను తయారు చేయాలి.. 'నరేంద్ర మోదీ 22 మందిని బిలియనీర్లుగా మార్చారు, మేం కోట్లాది మందిని కోటీశ్వరులను చేస్తాం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# వర్షాలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించాలి : సీఎం రేవంత్

**హైదరాబాద్,మే 17 (వార్తాప్రభ) :** హైదరాబాద్‌తో పాటుగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వర్షం పడుతున్న సమయంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయానికి వెళ్లారు. అన్ని విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో వర్షం ప్రభావం ఉన్న ప్రాంతాలపై ఆయన ఆరా తీశారు. వర్షాలు, వర్షం తర్వాత ఏర్పడే పరిస్థితులపై అధికారులతో చర్చించారు. హైదరాబాద్ నగరంలో ఇటీవల పడ్డ వర్షాల నేపథ్యంలో చోటుచేసుకున్న విషాద ఘటనల గురించి కూడా చర్చించారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్స్, బంజారాహిల్స్, సచివాలయం, అమీర్ పేట, కూకట్‌పల్లి, హిమయత్ నగర్, బషీర్‌బాగ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో మోకాలు లోతు వరకు నీరు నిలిచింది. దాదాపుగా ఉద్యోగస్తులు అంతా ఆఫీసుల నుంచి ఇళ్లకు తిరిగు పయనం అవుతున్న సమయం కావడంతో.. నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది.

# షర్మిలకు కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించిన సుప్రీంకోర్టు



**కడప,మే 17 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి మాట్లాడొద్దంటూ ఏపీసీసీ చీఫ్ షర్మిలను కడప కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల ప్రచారంలో వివేకా హత్య కేసును షర్మిల ప్రధానంగా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్ కు జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారంటూ ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు నేరస్తులకు, ధర్మం వైపు నిలబడ్డ వారికి మధ్య జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో, వివేకా హత్య కేసు గురించి మాట్లాడకుండా షర్మిలకు ఆదేశాలు జారీ చేయాలంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు కడప కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన కడప కోర్టు... వివేకా హత్య కేసు గురించి మాట్లాడొద్దని ఏప్రిల్ 16న ఆదేశాలు జారీ చేసింది. కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై షర్మిల హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్ ను కొట్టేసింది. దీంతో ఆమె సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉన్నాయని... వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా కడప కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రతివాదుల వాదనలను కూడా వినకుండా ఏకపక్షంగా ఆదేశాలను జారీ చేశారని తెలిపింది. కడప కోర్టు ఆదేశాలపై స్టే విధిస్తున్నామని... తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాత చేపడతామని చెప్పింది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది.

# స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణ కు సీఈవో మీనా క్షేత్రస్థాయి పర్యటన



**వెలగపూడి,మే 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. ప్రాథమిక విచారణకు సంబంధించిన నివేదికను సీఈవో కార్యాలయం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపింది. ఆ నివేదిక ఆధారంగా ఈసీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్నినియమించనుంది. కాసేపట్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఏడీజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు కానుంది. కాగా హింసాత్మక ఘటనలపై ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. రేపటిలోగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో చోటుచేసుకున్న ప్రతి ఘటనపైనా సిట్ ఈసీకి నివేదిక ఇవ్వనుంది. సిట్ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలు తీసుకోనుంది. హింసాత్మక ఘటనలకు కారణమైన కొందరు కీలక నేతల అరెస్టులు జరిగే అవకాశం ఉంది. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న అలాగే కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసు అధికారులపైనా తీవ్ర చర్యలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఘటనలు చోటుచేసుకున్న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గృహ నిర్బంధం చేశారు. ఆయా అభ్యర్థుల ఇళ్ల వద్ద సాయుధ పోలీస్ పికెట్లు ఏర్పాటుచేశారు. ప్రస్తుతమున్న బలగాలకు అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు మోహరించనున్నారు. ఇప్పటికే 20 కంపెనీల పారామిలిటరీ బలగాలు ఏపీకి చేరుకున్నాయి. హింసాత్మక ఘటనల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఉన్న భద్రతను రెండంచెల నుంచి మూడంచెలకు పెంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా మూడంచెల భద్రత ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం సీఈవో క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లనున్నారు. తాజాగా విశాఖలో జరిగిన ఘటననూ సిట్ పరిధిలోకి తెచ్చే అంశంపైనా అధికారులు ఆలోచన చేస్తున్నారు. తాడిపత్రి ఘటనలో డీఎస్పీ చైతన్య తన హద్దులు దాటి వ్యవహరించారని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉంది. ప్రతి ఘటనపైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈసీ ఆదేశించింది. వివిధ ఘటనల్లో పోలీసు అధికారుల వైఫల్యం కనిపించడంతో ఇప్పటికే ఈసీ పలువురు అధికారులపై వేటు వేసింది.

# మూడోసారి బిజేపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం అంతం అయ్యే ప్రమాదం

- బీజేపీకి ఓటు వేస్తే మీరు కూర్చున్న కొమ్మను మీరే నరుక్కున్నట్లేలి
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,మే 17 (వార్తాప్రభ) :** మహారాష్ట్ర గడ్డకు ఒక ప్రత్యేకత ఉందని, మన భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్, సంఘ సంస్కర్త జ్యోతిబా ఫూలే ఈ గడ్డ మీద పుట్టినవారేనని, మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ, హక్కులు, రిజర్వేషన్లు ఈ గడ్డమీద పుట్టిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా వచ్చినవేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సంధర్భంగా మహారాష్ట్ర లోని దారివి, సియాన్ కొలివాడ, బాంధ్ర తదితర ప్రాంతాలలో శుక్రవారం నాడు మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ%ౌ%మహిళలకు విద్యావకాశాల కోసం పరితపించిన జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే ఆకాంక్షలకు అనుగుణంగానే తెలంగాణలో ఆరు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతోనే ప్రజా భవన్‌కు జ్యోతిబా ఫూలే పేరు పెట్టడం జరిగిందన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ కమిటీ నిర్మించిన రాజ్యాంగం 1950 జనవరి 26 అమలులోకి వచ్చింది. ఆరు దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను పరిరక్షించింది, తూ.చా తప్పకుండా అమలు చేసింది. సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు చిత్తశుద్ధితో కృషి చేసింది. రాచరిక ఛాయలను తొలగించింది. పదేండ్ల క్రితం అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం, దురదృష్టవశాత్తూ ఆ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను బీజేపీ కాలరాయాలనుకుంటున్నది. రిజర్వేషన్లను ఎత్తి వేయాలనుకుంటున్నది. బీజేపీ పార్టీకి ఓటు వేస్తే మీరు నిలువ నీడనూ కోల్పోతారు. మీరు కూర్చున్న కొమ్మను మీరే నరుక్కున్నట్లు అవుతుందన్నారు. మూడోసారి బిజేపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం అంతం అయ్యే ప్రమాదం పొంచివుంది. అధికారంలోకి వస్తే ఒక్కొక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తామని ఆశ చూపింది. గద్దెనెక్కగానే ఆ సంగతిని చెత్త కుప్పలో పడేసింది. జీఎస్టీ పేరుతో ప్రతీ వస్తువు మీద పన్ను వేసి మీ నుంచి మీకు తెలియకుండానే ముక్కుపిండి మరీ టాక్స్ వసూలు చేస్తున్నది. మీ బతుకు భారంగా మారింది. చివరకు పసిపిల్లలు తాగే పాల మీద కూడా టాక్స్ వేసి మిమ్మల్ని మరింత పేదరికంలోకి నెడుతున్నది. అందరూ సుఖంగా, స్వేచ్ఛగా బతకాలని కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తీసుకొస్తే ఇప్పుడు హక్కులే లేకుండా మీ గొంతు నొక్కేస్తున్నది. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చిన సంక్షేమ పథకాలకే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మోడీ వచ్చిన తర్వాత అర చేతిలో వైకుంఠం చూపించే మాటలే తప్ప పదేండ్లలో ఆయన మన పేదలకు ఒరగబెట్టిందేమీ లేదు. నమ్మకంతో ఎన్సీపీ, శివసేన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే దాన్ని కూడా గద్దలా తన్నేసి బీజేపీ గద్దెనెక్కింది. మీరు ఎన్నుకున్న శివసేన, ఎన్సీపీ నేతలను బీజేపీ ఏ రకంగా ప్రలోభాలకు గురిచేసి లాగేసుకున్నదో నాకంటే మీకే ఎక్కువ తెలుసు. కాంగ్రెస్, శివసేన, ఎన్సీపీ ప్రభుత్వాన్ని అస్థిరం చేసి దొడ్డిదారిన బీజేపీ ఇక్కడ గద్దెనెక్కింది. మీరు నమ్మి ఓటు వేసినా మీకు బీజేపీ ద్రోహం చేసింది. ఇక్కడ కాంగ్రెస్‌ను, ఇండియా కూటమి పార్టీలను ఆదరించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో ఎన్నికల ముందు.. తర్వాత హింసపై సిట్ దర్యాప్తు

**అమరావతి ,మే 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్నికల ముందు, తర్వాత జరిగిన హింసపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేయనుంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిట్‌ను వేయనుంది. ఎన్నికల అనంతరం జరిగిన ప్రతి హింసాత్మక ఘటనపైనా సిట్ నివేదిక ఇవ్వనుంది. పల్నాడు, మాచర్ల, నరసరావుపేట, తిరుపతి, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై సిట్ విచారణ జరపనుంది. తాజాగా విశాఖలో జరిగిన ఘటననూ సిట్ పరిధిలోకి తెచ్చే అంశంపైనా అధికారులు ఆలోచన చేస్తున్నారు. తాడిపత్రి ఘటనలో చైతన్య తన పరిధి దాటి వ్యవహరించారని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ కోణంలో సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉంది. ప్రతి ఘటనపైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈసీ ఆదేశించింది. వివిధ ఘటనల్లో పోలీసు అధికారుల వైఫల్యం కనిపించడంతో ఇప్పటికే ఈసీ పలువురు అధికారులపై వేటు వేసింది.

# వివేకా హత్య కేసు విచారణ మళ్లీ వాయిదా



**హైదరాబాద్,మే 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను నాంపల్లి సీబీఐ కోర్టు వాయిదా వేసింది. శుక్రవారం ఉదయం కోర్టు విచారణ చేపట్టగా.. నిందితులుగా ఉన్న ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి ప్రస్తుతం జైలులో ఉన్న నలుగురు నిందితులను కూడా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మాత్రం కోర్టుకు రాలేదు. కాగా, ఈ కేసు విచారణను వచ్చే నెల (జూన్) 11న చేపడతామని వెల్లడిస్తూ కోర్టు మరోసారి వాయిదా వేసింది.

# బాలల రక్షణకు భద్రతా చర్యలు చేపట్టండి

● రాష్ట్ర డీజీపీ కు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదేశాలు



**మంగళగిరి,మే 17 (వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన ఎన్నికల తరువాత రాష్ట్రములోని కొన్ని జిల్లాల్లో ఉత్పన్నమవుతున్న రాజకీయ ,కుటుంబ కక్షలు కార్పణ్యాలు ప్రభావం వలన బాలలు మీద, మహిళలు( గర్భినీలు, బాలింతలు) మీద , కొన్ని జిల్లాల్లో విచక్షణా రహితంగా విధ్వంసాలు, దాడులు, చెదురు మదురు దురదృష్టకర సంఘటనలు నేపథ్యంలో ఆ యా ప్రాంతాల్లో నివసిస్తున్న బాలలు భయ భ్రాంతులు కి గురై తీవ్ర ఇబ్బందులకు గురైతున్నట్టు ప్రింట్, ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా ద్వారా మరియు బాలలు తో పనిచేసే సంఘాలు, ప్రతినిధి లు ద్వారా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కి ఫిర్యాదులు వస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. ఈ నేపథ్యంలో మళ్ళీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాలల భద్రత కోసము కట్టుదిట్టం గా తదుపరి ముందస్తు చర్యలు తీసుకోవాలని, జరిగిన వాటిపై ఒక నివేదిక ఇవ్వాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ తరుపున డీజీపీ కి కమిషన్ తరుపున ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్టెన్షన్ కు చెక్ : స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు

● వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన కృష్ణ బాబు




**అమరావతి,మే 17 (వార్తాప్రభ) :** "ప్రజలలో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంపొందించి వారిలో హైపర్టెన్షన్ (రక్తపోటు) నివారణకు కృషి చేస్తాం" అని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధిపతులు , అధికారులు, వైద్య నిపుణులతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. టి.కృష్ణ బాబు ప్రతిజ్ఞ చేయించారు. మంగళగిరి ఎపిఐఐసి భవనంలోని 6 వ ఫ్లోర్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్టెన్షన్ కు చెక్ పెట్టొచ్చని ఈ సందర్భంగా కృష్ణ బాబు స్పష్టం చేశారు. "ఆరోగ్యకరమైన అలవాట్లతో రక్తపోటు నివారణకు అవసరమైన, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకునేందుకు, ప్రజలకు అవగాహనను పెంపొందించేందుకు తాము అందుబాటులో వున్న ప్రతి వేదికనూ ఉపయోగించుకుంటాం. పండ్లు, కాయగూరలు, ముడిధాన్యాలు, ఉప్పు తక్కువగా వుండే ఆహార పదార్థాల వినియోగంతో పాటు క్రమం తప్పని శారీరక వ్యాయామాలు కొనసాగించేలా వారిలో అవగాహన కల్పిస్తాం. ఈ ప్రతిజ్ఞ ద్వారా ప్రజలలో రక్తపోటును నివారించి వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు పునరంకితమవుతాం" అని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అసాంక్రమిక వ్యాధులపై రూపొందించిన ఫ్లిప్ ఛార్టులను ఆయన ఆవిష్కరించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఎంఇ డాక్టర్ నరసింహం , డిహెచ్ డాక్టర్ పద్మావతి, ఏడీ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్ హెచ్ఎం ఎస్పీఎం డాక్టర్ దుంపల వెంకటరవికిరణ్ , ఎన్సీడీ రాష్ట్ర నోడలాఫీసర్ శ్యామల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన ఏపీఈఏపీసెట్(ఎంసెట్)

**కాకినాడ,మే 17 (వార్తాప్రభ) :** జెఎన్టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్) -2024 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష రెండవ రోజు మే 17వ తేదీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపి సెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు తెలిపారు.అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి రెండవ రోజు శుక్రవారం ఉదయం 22,221 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 20,226 మంది పరీక్షకు హాజరయ్యారని, 1995 మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 91.02శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం 22,400 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 20,654 మంది పరీక్షకు హాజరయ్యారని, 1746మంది గైర్హాజరు కాగా మొత్తం 92.21 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 44,621మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 40,880మంది పరీక్షకు హాజరయ్యారని, 3741మంది గైర్హాజరు కాగా 91.62శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి రెండవ రోజు శుక్రవారం ఉదయం 920మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 829మంది పరీక్షకు హాజరయ్యారని, 91మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 90.11శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం 927 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 852 మంది పరీక్షకు హాజరయ్యారని, 75 మంది గైర్హాజరు కాగా మొత్తం 91.91శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1847 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1681 మంది పరీక్షకు హాజరయ్యారని, 166మంది గైర్హాజరు కాగా 91.01శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి తెలిపారు.

# ఆహ్లాదంగా ముగిసిన పిల్లల వేసవి యోగా శిక్షణా తరగతులు




**కాకినాడ,మే 17 (వార్తాప్రభ) :** కాకినాడ నగర పరిధిలో వివేకానంద పార్క్ ప్రాంగణంలో గల రెడ్ క్రాస్ యోగా కేంద్రం నందు మే 1న ప్రారంభించిన పిల్లల వేసవి యోగా శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ జె.వెంకట రావు పాల్గొన్నారు.ఈ సందర్భముగా కమీషనర్ మాట్లాడుతూ గతంలో వేసవి సెలవులులో కుటుంబంలో పెద్దవాళ్ళు చెప్పే కథలు, పురాణాలతో బాగా గడిచేవని ఇప్పుడు సెల్ ఫోన్,ఇంటర్నెట్ ప్రభావం పిల్లలపై చెడు ప్రభావం చూపకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు.పిల్లలకి మానసిక ఆధ్యాత్మిక,శారీరక ఆరోగ్యాన్ని అందించే ఇటువంటి వేసవి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావును శిక్షకులను అభినందించారు ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని 2017 నుండి నిరాటంకంగా నిర్వహిస్తూ పిల్లల మానసిక వికాసానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సంవత్సరం 60 మంది బాల బాలికలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్నారని తెలియ చేసారు.ఈ శిక్షణా శిబిరంలో వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చినటువంటి శిక్షకులను కమీషనర్ సత్కరించి,పిల్లలకు బహుమతులు, ధ్రువ పత్రాలు అందచేశారు.పిల్లల తల్లి తండ్రులు శిక్షణా తరగతుల నిర్వహణపై హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కె. శివ కుమార్, సంస్థ సభ్యులు పి.పద్మజా వాణి,సిహెచ్. సుశి, సచ్చిదా నంద యోగి, యోగా శిక్షకులు శ్రీనివాస్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# తీహార్ జైల్లో ఉన్న కవితను కలిసిన బిఆర్ఎస్ నేతలు



**న్యూఢిల్లీ,మే 17 (వార్తాప్రభ) :** మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి అరెస్టయి తీహార్ జైల్లో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ నేతలు నాగర్ కర్నూలు బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్కుమార్, బాల్క సుమన్లు శుక్రవారం ఉదయం కలిశారు. కుటుంబ సభ్యులు కాకుండా పార్టీ సంబంధిత నేతలు కవితతో ములాఖత్ కావడం ఇదే తొలిసారి. గత మార్చి 15వ తేదీన ఈడీ హైదరాబాద్లో ఆమె నివాసంలో కవితను అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ మీద ఆమె తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ, సిబిఐ వేర్వేరుగా ఆమెను అరెస్ట్ చేయగా.. బెయిల్ కోసం ఆమె కూడా విడివిడిగా ఢిల్లీ హైకోర్టులో పిటిషన్లు వేశారు. ప్రస్తుతం వాటిపై న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది. దీనికిముందు సుప్రీం కోర్టు సూచనలతో కవిత ట్రయల్ కోర్టు (ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు) లో బెయిల్ పిటిషన్లు వేశారు. ఇది రాజకీయ కక్షతోనే జరిగిన అరెస్టుగా కవిత వాదించారు. అయితే.. ఆమె బయటకు వస్తే కేసును ప్రభావితం చేస్తారని దర్యాప్తు సంస్థల వాదనలో కోర్టు ఏకీభవించింది. ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైల్లో ఉన్నారు. ఈ రోజు ఉదయం బిఆర్ఎస్ నేతలు కవితను కలిశారు.

# ఎయిర్ టాక్సీ సేవల్లోకి డ్రోగో డ్రోన్స్

● డి జి సి ఏ అనుమతులకు దరఖాస్తు ● వచ్చే ఏడాదికి 200 కోట్ల ఆదాయం లక్ష్యం ● క్రిషి 3 ప్రో డ్రోన్ కు అనుమతిచ్చిన డి జి సి ఏ ● 30 లక్షల ఎకరాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీకి ఇఫ్కోతో డ్రోగో డ్రోన్స్ ఒప్పందం ● జిల్లా, మండల కేంద్రాల్లో డ్రోన్ సర్వీస్ హబ్ ఏర్పాటు లక్ష్యం ● డ్రోగో సి ఈ ఓ యశ్వంత్ బొంతు




**హైదరాబాద్, మే 17 (వార్తాప్రభ) :** ఎయిర్ టాక్సీ తో పాటు అత్యవసర వైద్య సేవ లు అందించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డ్రోగో డ్రోన్స్ సి ఈ ఓ యశ్వంత్ బొంతు తెలిపారు. దేశ వ్యాపితంగా 30 లక్షల ఎకరాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీకి ఇఫ్కో తో ఒప్పందం చేసుకోవటంతో పాటు వ్యవసాయ రంగంలో విస్తృతమైన సేవలు అందించే కృషీ 3 డ్రోన్ కు పౌర విమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ (డి జి సి ఏ ) అనుమతులు లభించిన నేపథ్యంలో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తమ సంస్థ భవిష్యత్ ప్రణాళికల గురించి ఆయన వివరించారు. సర్వే, మ్యాపింగ్, ఉత్పత్తుల రవాణా మరికొన్ని ఇతర రంగాలకు తమ సంస్థ డ్రోగో డ్రోన్స్ సేవలను విస్తరిస్తామని తెలిపారు. దేశ వ్యాపితంగా ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో, ఆ తరువాత మండల కేంద్రాల్లో డ్రోన్ సర్వీస్ హబ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు యశ్వంత్ తెలిపారు. డ్రోగో డ్రోన్స్ తాజాగా తయారు చేసిన కృషీ 3 ప్రో డ్రోన్ ఒకసారి ఛార్జింగ్ చేస్తే నాలుగు ఎకరాల్లో క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తుంది. పూర్తిగా మందును నింపితే 24 నిమిషాలు, ఖాళీగా 42 నిమిషాలు గాల్లో ఎగురుతుంది. ఇప్పటి వరకు దేశంలో ఉన్న డ్రోన్లు ఒకసారి ఛార్జింగ్ చేస్తే రెండు ఎకరాల్లో మాత్రమే మందులను పిచికారీ చేసే సామర్థ్యం కలిగి ఉన్నాయి. నూతన డ్రోన్ తో రోజుకు 30 నుంచి 35 ఎకరాల్లో మందులను పిచికారీ చేయటంతో పాటు రైతులు 80 శాతం అధిక దిగుబడి పెంచుకునే అవకాశం ఉంది. సాధారణ డ్రోన్ లను వినియోగించే పరిజ్ఞానం ఉన్న రైతులు కూడా క్రిషి డ్రోన్ ను ఆపరేట్ చేయవచ్చు. నూతన డ్రోన్ లో మందులను సమర్థంగా పిచికారీ చేసే నాజిల్స్, ఓవర్ ఫ్లో ను తెలిపే సెన్సార్లు , డ్రోన్ ఆకాశంలో ఉన్నపుడు అవాంతరాలు ఎదురైతే అప్రమత్తం చేసే వ్యవస్థ ఇమిడి ఉన్నాయ్. డ్రోగో డ్రోన్స్ నూతనంగా ఆవిష్కరించిన, ఇప్పటికి అందుబాటులో ఉన్న తమ డ్రోన్ల ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్గఢ్, కేరళ, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 30 లక్షల ఎకరాల్లో పురుగు నివారణ మందుల పిచికారీకి ఇఫ్కో సంస్థతో ఒప్పందం చేసుకుందని యశ్వంత్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో రైతులు డ్రోన్ సేవలు వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. దేశ వ్యాపితంగా డ్రోన్ సర్వీస్ హబ్ ఏర్పాటుకు తాము పెట్టుబడులు పెట్టమని, వెయ్యి మంది వుపేటర్లకు శిక్షణ ఇస్తామని యశ్వంత్ వెల్లడించారు. డ్రోగో డ్రోన్స్ తమ సేవలు మెరుగుపరిచేందుకు ఏ ఐ సాంకేతితకను జోడిస్తున్నట్లు తెలిపారు. వచ్చె ఏడాదికి 200 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు యశ్వంత్ వివరించారు .

# అసలైన సర్వే కి దర్పణం భార్యాభర్తల సయోధ్య



**విస్సన్నపేట,మే 17 (వార్తాప్రభ) :** రాజకీయ పార్టీలు సహజంగా తాము గెలుస్తామో లేదో అని అత్యధిక ధనాన్ని హెచ్చించి సర్వేలు చేయించుకోవడం మనం చూస్తూనే ఉంటాం . అయితే భార్యాభర్తల మధ్య జరిగిన సయోధ్య ప్రత్యేక సర్వే కి అద్దం పట్టిందని అందరూ అంటున్నారు. వివరాలలోకి వెళితే ఇది కలకాలం కలిసి ఉండే కలతలు లేని కాపురం సాగించే పాలు నీరులా కలిసి ఉండే జంట యదార్ధ గాధ ఇది. రిక్షా కార్మికుడైన భర్త టైలరింగ్ వృత్తి నిర్వహించే భార్య ఇద్దరికీ మధ్య ఎన్నికల ముందు రోజు ఎవరికి ఓటు వేయాలనే చర్చ జరిగింది. మనం 30 సంవత్సరాలుగా సైకిల్ గుర్తుకే ఓటు వేస్తున్నాం ఈసారి కూడా సైకిల్ గుర్తుకే ఓటు వేద్దామని భర్త చెప్పటం జరిగింది. ప్రశాంతంగా భర్త చెప్పిన మాటలు విన్న భార్య భోజన సపర్యలు పూర్తయిన తర్వాత ప్రశాంత వాతావరణంలో మీరు చెప్పిన మాట నేను ఏనాడు కాదనలేదు ఈ ఒక్కసారికి మాత్రం నేను ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తాను అని భార్య నమ్మ పలకడంతో కంగు తిన్న భర్త అదేమిటి అని ప్రశ్నించగా జగనన్న ద్వారా నాకు ప్రభుత్వ పథకాల డబ్బులు వచ్చాయి . నేను మాత్రం ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తాను ఈసారికి అని సమాధానం ఇచ్చి శాంత పరిచింది ఆ ఆడపడుచు. తెల్లవారిన తర్వాత భర్త రిక్షా పైనే పోలింగ్ బూత్ కి వెళ్లి భర్త సైకిల్ గుర్తుకు భార్య ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఇంటికి వెళ్లిన ఆదర్శ దంపతులకు కథాంశం ఇది. ఎలాంటి సర్వేలకు ఇలాంటి విషయాలు అందవని అభిమానంతో వేసే ఓటు ఎలాంటి కొలమానాలకు సాంకేతికతకు ఎన్ని శాంపిల్స్ తీసిన వెలకట్టలేమని సర్వే ఫలితాలకు కౌంట్ కావని సర్వత్రా అనుకుంటున్నారు. ఇదే రీతిలో మరి కొన్ని కుటుంబాలలో వేరు వేరు పార్టీలకు ఓట్లు వేసిన వారు కూడా ఉండే అవకాశం ఉంటుంది దేనిని కాదనలేము కదా!

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి జయంతి మహోత్సవాలు



**పెడన,మే 17 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి జయంతి మహోత్సవములు శనివారము నుండి సోమవారం వరకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. శ్రీ వాసవి క్షేత్రం ప్రధానార్చకులు స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో శనివారం ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం, మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని రాత్రి 7 గంటలకు పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు పిండి జ్యోతులతో హారతులు ఇస్తారని ఆదివారం ఉదయం లక్ష కుంకుమార్చన సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంకటేశ్వర గానామృతం రాత్రి 7 గంటలకు సహస్ర దీపార్చన సోమవారం ఉదయం విశిష్ట మల్లెల పుష్పార్చన సాయంత్రం 6 గంటలకు లలిత పారాయణం, రాత్రి 7 గంటలకు పెడన పట్టణ పురవీధుల్లో శ్రీ వాసవి అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు జరుగును. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఆర్యవైశ్య అన్న సమారాధన కార్యక్రమంతో శ్రీ వాసవి జయంతి ఉత్సవాలు ముగిస్తాయని ఈ కార్యక్రమాలకు పెడన పట్టణ మండల పరిసర ప్రాంతా ఆర్యవైశ్యులతో పాటు భక్తులందరూ విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవి మాత కృపకు పాత్రులు కాగలరని కోరుతూ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా తెలియజేశారు.

# టైరు పేలి పొలాల్లోకి దూసుకెళ్లిన వ్యాన్

● వ్యక్తి దుర్మరణం ● మరో ఇద్దరికి స్వల్ప గాయాలు





**జి.కొండూరు,మే 17 (వార్తాప్రభ) :** గేదల లోడుతో వెళుతున్న వ్యాన్ టైర్లు పేలి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు గ్రామ శివారు పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం మంగళగిరి కి చెందిన కనపాల ప్రసాదరావు,దూరు ఇర్మీయా,మృతుడు కలకోటి ప్రవీణ్(36) గేదల వ్యాపారం చేస్తుంటారు.శుక్రవారం ఉదయం తిరువూరులో గేదలు కొనుగోలు చేసి మినీ వ్యానులో ఎక్కించుకొని మంగళగిరి బయలుదేరా రు.మార్గమధ్యలో జి.కొండూరు పెట్రోల్ బంకు సమీపంలోకి రాగానే వ్యాన్ ముందు టైరు పేలి అదుపు తప్పి పొలా ల్లోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో వ్యాను పైన కూర్చున్న కలకోటి ప్రవీణ్ మృతి చెందగా వ్యాను లోపల కూర్చున్న కలపాల ప్రసాదరావు, దూరు ఇర్మీయా లు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జి.కొండూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిం చారు.బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రైవేటు అంబులెన్స్ లో పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ఆసుపత్రికి తరలించారు.

## అధికారులను మార్చిన చోటే అల్లర్లు : మంత్రి బొత్స సత్యనారాయణ

(మొదటిపేజీ తరువాయి)

దగ్గరగా గెలవబోతున్నామని చెప్పారు. జూన్ 9న విశాఖలోనే సీఎంగా వైఎస్ జగన్మోమన్రెడ్డి ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. 'టీడీపీ ఫలితాల పై ఢీలా పడింది. అందుకే మహానాడు వాయిదా వేసుకున్నారు. ఉత్తరాంధ్రలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చిన్న చిన్న సంఘటనలను ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వాడే ప్రయత్నం చేయొద్దు. పోలీసులు కూడా న్యాయ బద్ధంగా వ్యవహరించండి. రాజకీయ పార్టీలు హింసను ప్రోత్సహించవద్దు. వైయస్సార్ సీపీ అలాంటి హింసలు ప్రోత్సహించదు. నిన్న విశాఖ పార్లమెంట్ పరిధిలో జరిగిన ఓ ఘటనను రాజకీయం చేస్తున్నారు. త్వరలో విశాఖ కేంద్రంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రారంభిస్తున్న దశలో విశాఖ ప్రశాంతతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విశాఖ ప్రశాంతతను కాపాడాలని కోరుకుంటున్నా. రాజకీయ నాయకునిగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం రావాలని కోరుకోవాలి.

# ఠాగూర్ గ్రంథాలయం కు సీసీ కెమెరాల వితరణ



**విజయవాడ,మే 17 (వార్తాప్రభ) :** విశ్రాంత ఎస్పై కీర్తిశేషులు పుట్టి వెంకటేశ్వరరావు 14వ వర్ధంతి సందర్భంగా విజయవాడ లోని ఠాగూర్ గ్రంథాలయం కు ఆయన కుమార్తె విశ్రాంత ప్రధానోపాధ్యాయిని పుట్టి నాగలక్ష్మి తండ్రి పేరుతో నిర్వహిస్తున్న సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నాలుగు సిసి కెమెరాలను శుక్రవారం బహుకరించారు.ఠాగూర్ గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరము లో వివిధ అంశాలపై నిపుణులతో శిక్షణ ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో గ్రంథాలయ విశిష్టతను గుర్తించి విద్యార్థుల పుస్తకాల రక్షణ కోసము కీ. శే పుట్టి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థము నాగలక్ష్మి ఠాగూర్ గ్రంథాలయం కు సీసీ కెమెరాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తన తండ్రి వర్ధంతి సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా ఈ సంవత్సరం ఠాగూర్ లైబ్రరీకి నాలుగు సీసీ కెమెరాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జీవి పూర్ణచంద్ గుత్తికొండ సుబ్బారావు బాలా త్రిపుర సుందరి పీవీ సత్యనారాయణ గోళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టి వెంకటేశ్వర రావు సామాజిక సేవా సంస్థ కార్యక్రమాలను కొనియాడారు. ఠాగూర్ గ్రంథాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గమనించారు ప్రతిభను గమనించి చిన్నారులను ప్రోత్సహించారు. గ్రంథాలయ సౌకర్యాలకు అవసరమైన వాటిని సమకూర్చడానికి గ్రంథాలయ అభివృద్ధికి ఠాగూర్ గ్రంథాలయ అధికారిణి రమాదేవి కూడా నిరంతరం కృషి చేస్తున్నారు. ఈసందర్భంగా నాగలక్ష్మి ని పలువురు సాహితీవేత్తలు శాలువాతో సత్కరించారు పాల్గొన్నారు.

# ఎండిహెచ్-ఎవరెస్ట్ మసాలాలపై బ్యాన్ విధించిన నేపాల్




**నేపాల్,మే 17 (వార్తాప్రభ) :** భారత్కు చెందిన మసాలాల కంపెనీలు ఎవరెస్ట్, ఎండిహెచ్ లను నేపాల ప్రభుత్వం బ్యాన్ చేసింది. వీటిలో హానికరమైన రసాయనాలు ఉన్నాయని ఇటీవలే వార్తలు వచ్చిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఇటీవల సింగపూర్, హాంకాంగ్లలో ఎండిహెచ్-ఎవరెస్ట్ మసాలాలను బ్యాన్ చేశారు. ఇప్పుడు తాజాగా... ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాలా దినుసుల దిగుమతులపై నిషేధం విధించినట్లు నేపాల్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ప్రతినిధి మోహన్ కృష్ణ మహారాజన్ ప్రకటించారు.

# అను ఇనిస్టిట్యూట్ లో అరుదైన చికిత్స

● బడ్-చియారీ సిండ్రోమ్ తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడికి విజయవంతంగా శస్త్రచికిత్స ● అత్యంత సంక్లిష్టమైన చికిత్సతో పేషెంట్ ప్రాణాలను కాపాడిన 'అను' ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ భవానీ శంకర్ ● అరుదైన చికిత్సల కోసం మెట్రో నగరాలకు తరలివెళ్లాల్సిన అవసరం లేకుండా, అను ఇనిస్టిట్యూట్ లో అత్యాధునిక చికిత్సలు




**విజయవాడ,మే 17 (వార్తాప్రభ) :** అత్యంత అరుదైన వ్యాధితో ప్రాణాపాయంలో ఉన్న ఓ యువకుడికి అను ఇనిస్టిట్యూట్ వైద్యులు పునర్జీవం ప్రసాదించారు. 21 ఏళ్ల వయసున్న స్టీఫెన్ అనే యువకుడు దీర్ఘకాలికంగా కామెర్లు, పొట్టలో అసాధారణంగా నీరు చేరడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నప్పటికీ ప్రయోజనం లేని పరిస్థితుల్లో, ప్రాణాపాయస్థితిలో అను ఇనిస్టిట్యూట్ వైద్యులను సంప్రదించాడు. అవసరమైన పరీక్షల అనంతరం, పేషెంట్ స్టీఫెన్.. బడ్-చియారీ సిండ్రోమ్ అనే అత్యంత అరుదైన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. లివర్ నుంచి చెడు రక్తాన్ని తీసుకువెళ్లే రక్తనాళాలన్నీ మూసుకుపోవడంతో ప్రాణాపాయానికి దారి తీసే సమస్యను బడ్-చియారీ సిండ్రోమ్ గా పిలుస్తారు. సాధారణంగా ఈ సమస్యకు లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేయాల్సివుంటుంది. అధిక వ్యయం, లివర్ డోనర్ తదితర ఇబ్బందుల కారణంగా.. అప్పటికప్పుడు లివర్ మార్పిడి సాధ్యం కాదు కాబట్టి, ప్రత్యామ్నాయ చికిత్సా విధానాన్ని అవలంభించాల్సివచ్చింది. అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగానికి చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ భవానీశంకర్ ఆధార్యంలో పేషంటుకు అత్యంత సంక్లిష్టమైన చికిత్సను నిర్వహించారు. లివర్ పూర్తిగా పనిచేయని పరిస్థితుల్లో ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉన్నందున హుటాహుటిన చికిత్స చేశారు. డైరెక్ట్ ఇంట్రాహెపాటిక్ పోర్టోకావల్ షంట్ (డిప్స్) చికిత్సను విజయవంతంగా నిర్వహించి పేషెంట్ ప్రాణాలను నిలబెట్టారు. బైపాస్ తరహాలో నిర్వహించే ఈ చికిత్సలో.. కాలేయానికీ, గుండెకు చెడు రక్తాన్ని తీసుకెళ్లే (ఐవీసీ) రక్తనాళానికి మధ్య స్టెంట్ అమర్చి, లివర్ నుంచి చెడు రక్తం సక్రమంగా గుండెకు ప్రసరించేలా చేస్తారు. ఈ చికిత్స అత్యంత క్లిష్టమైనదది. చికిత్సా సమయంలో అధికంగా రక్తస్రావం జరిగి పేషెంట్ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అత్యంత సంక్లిష్టమైన డిప్స్ చికిత్సను, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక సదుపాయాలతో కూడిన అను ఇనిస్టిట్యూట్ లో డాక్టర్ భవానీ శంకర్ నేతృత్వంలోని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. చికిత్స ఫలితంగా పేషెంట్ స్టీఫెన్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి వేగంగా కోలుకుంటున్నాడు. అత్యంత అరుదైన ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు అను ఇనిస్టిట్యూట్ నందు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ భవానీశంకర్ మాట్లాడుతూ.. అరుదైన చికిత్సల కోసం మెట్రో నగరాలకు తరలివెళ్లాల్సిన అవసరం లేకుండా, అను ఇనిస్టిట్యూట్ లో అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యంత క్లిష్టమైన చికిత్సను నిర్వహించేందుకు సహకరించిన అను ఇనిస్టిట్యూట్ క్యాథ్ ల్యాబ్ బృందానికి డాక్టర్ భవానీశంకర్ ధన్యవాదాలు తెలియజేశారు. అరుదైన చికిత్సను విజయవంతంగా నిర్వహించి, అను గ్రూప్ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసిన డాక్టర్ భవానీశంకర్ బృందాన్ని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్, ఇతర డైరెక్టర్లు అభినందించారు.

# ఓటర్లను చైతన్య పరచటంలో బిఆర్ఎస్ శ్రేణుల కృషి స్ఫూర్తిదాయకం

## శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 17 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికల ముగిసిన తదనంతరం కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంతో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు,కార్యకర్తలకు బీఆర్ఎస్ అభిమానులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించటమే కాకుండా..బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. రాజకీయ పరంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నా నిజమైన నిఖార్సయిన గులాబీ శ్రేణులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజా క్షేత్రంలో నిలబడి అవిరళ, నిర్విరామంగా కృషి చేసారన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లటంలో,ఓటర్లను చైతన్య పరచటంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషి స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని. ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్,కాలనీ,బూత్ స్థాయి నేతలు,మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ పటేల్,కరీం,సాంబయ్య, పూర్ణ,అమినుద్దీన్,హ్మాద్, హర్షద్,జాఫర్,చారి,సాహెల్, జహీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం



**కుత్బుల్లాపూర్ మే 17 (వార్తాప్రభ)** : సుభాష్ నగర్ డివిజన్ డి.పి కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 27 వ వార్సికోత్సవ కార్యక్రమం లో శుక్రవారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ తమ డివిజన్ లో ఎండోమెంట్ అధీనంలో గల దేవాలయ అభివృద్ధి కి ఎల్లపుడు కృషిచేస్తానని అన్నారు. ఆలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో హెూమం, వెంకటేశ్వరా స్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమం చేయనున్నారు అని అన్నారు. కార్యక్రమం లో ధర్మకర్త ల కమిటీ అధ్యక్షులు సుదీర్ రెడ్డి, కమిటీ సభ్యులు రంగా స్వామి, విజయ్ కుమార్,పృథ్వీ, శంకర్ శాస్త్రి పంతులు తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా బిజెపి నేత రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుక




**శేరిలింగంపల్లి,మే 17 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా దీప్తి శ్రీనగర్ షిరిడి సాయి వృద్ధాశ్రయంలో అన్నదానం నిర్వహించి,లింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప లో ఘనంగా కార్యకర్తల నడుమ కేక్ కటింగ్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు,ఎల్లేష్,రమేష్ రాజేష్ గౌడ్,అశోక్, రవి ముదిరాజ్, శ్రీనివాస్,శ్రీధర్ గౌడ్, బాబు,శివ,నరసింహ, విజయలక్ష్మి ,జ్యోతి,సుశీల, తదితరులు పాల్గొన్నారు

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## కోరుట్ల కోర్టు న్యాయమూర్తి కే.పావని

**కోరుట్ల,మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి):**:ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరుట్ల కోర్టు న్యాయమూర్తి కే.పావని అన్నారు.. శుక్రవారం మండల న్యాయ విజ్ఞాన సేవ సంస్థమెట్ పల్లి ఆధ్వర్యంలో కోరుట్ల కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.. ఈ సదస్సు ముఖ్య అతిథిగా కోరుట్ల కోర్టు న్యాయమూర్తి కే.పావని హాజరై మాట్లాడుతూ న్యాయం ప్రతి ఒకరి హక్కు ఆని అన్నారు .చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు.. ప్రతి ఒక్కరికీ చట్టాల గురించి తెలియాలని, మారుమూల గ్రామాల్లో న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ప్రజలు తొందరపడి వివాదాలు పెట్టుకోవద్దన్నారు. ఆ సమస్యలు పెద్దది చేసుకొని కోర్టు చుట్టూ తిరిగి విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని హితవు పలికారు.. న్యాయంగా ఉన్నవారు కోర్టును ఆశ్రయిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు.. దానికోసం కోర్టులో ప్రత్యేక కమిటీ అందుబాటులో ఉ ందని తెలిపారు.

# డెంగ్యూ వ్యాధి నివారణ పై అవగాహన ర్యాలీ.



## డాక్టర్ ప్రవీణ్ కుమార్

**అడ్డగూడూర్ :మే 16 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నాడు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చున్నారు, వర్షాకాలంలో ఈ డెంగ్యూ వ్యాధి ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందన్నారు , ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు, పొరపాటున డెంగ్యూ వ్యాధి గురైనట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేరుగా వచ్చి డాక్టర్ సలమేరకు మందులు వాడినచో త్వరగా కోలుకోవచ్చు అన్నారు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అన్ని రక్త పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు,ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పి హెచ్ ఎన్ శారద, హెచ్ వి సరోజ, స్టాఫ్ నర్స్ నాగమణి, మేల్ అసిస్టెంట్ రాజీవ్, ఎల్ టి నరసయ్య , ఏఎన్ఎం స్ హాస్పిటల్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి

■ 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి ■ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి ■ నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

■ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**జగిత్యాల మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి):**::ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః: ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులతో మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల ద్వారా చేపడుతున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక జత యూనిఫాం పాఠశాలలు ప్రారంభం నాటికి సిద్దంగా ఉంచాలని అన్నారు. అలాగే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని అన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా తడిచిన ధాన్యం ఉండకుండా ఎప్పటి కప్పుడు తరలించాలని అన్నారు. ధరణీ పోర్టల్ లో పెండింగ్ లో గల తహశీల్దార్, ఆర్డీఓ, అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిల్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి లో పెండింగులో ఉన్న దరఖాస్తులను సంభందిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకొని, ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి. రాంబాబు, ఆర్డీఓ లు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, డీఆర్డీవో సంపత్ రావు, డీఈవో జగన్మోహన్ రెడ్డి,డీసీఎస్వో వెంకటేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతి రామ్, ఈ ఈ లు రహమాన్, నారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పున: ప్రారంభానికి ముందే మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలి

■ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**రాజన్న సిరిసిల్ల, మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌలిక వస్తువుల పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల విద్యార్థులకు సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటివరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్ట చేరిందని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్ట చేరుతుందని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలో కుట్టే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

# నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

## – శ్రీకృష్ణ గౌడ్ 52వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ ఘన నివాళి ...



**శేరిలింగంపల్లి,మే 17 (వార్తాప్రభ):**నవ సమాజ నిర్మాణంలో యువతపాత్ర కీలకమని శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ కార్యాలయంలోహా శ్రీ కృష్ణ గౌడ్ 52వ జయంతిని పురస్కరించుకుని శ్రీకృష్ణ యూత్ సభ్యులు,నియోజకవర్గ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బాలరాజు ముదిరాజ్,శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్,మాజీ అధ్యక్షులు ప్రదీప్,భాస్కర్,జయ సాయి,సభ్యులు మధు యాదవ్,శివనంద్ రెడ్డి,సాయిరాజ్,సతీష్, నాయకులు రామారావు,చంద్ర రెడ్డి,రాజీ రెడ్డి,గోపాల్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గపు పాలన అంతం కావాలని ఓటు వేశారు

## – బోండా ఉమమహేశ్వరరావు



**విశాఖపట్నం : మే 17 (వార్తాప్రభ):**తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని 15 సర్వేలు చెప్పాయని, విజయవాడలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఐప్యాక్ వద్ద ఓదార్పు యాత్ర చేశారని, బయటికు వచ్చి ఏడవలేక నవ్వుతూ మొత్తం, గెలుస్తున్నామంటూ మాట్లాడుతున్నారని టీడీపీ సీనియర్ నేత బోండా ఉమమహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం విజయం సాధిస్తే వైసీపీని మూసేస్తామని ప్రకటించాల్సిన బాధ్యత జగన్‌పై ఉందని అన్నారు. వైసీపీ పాలనలో ఈ వర్గం బావుందని చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఈ దుర్మార్గపు పాలన అంతం కావాలని ప్రజలు ఓటు వేశారన్నారు.

# బిపిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక వ్యాదులు

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో రక్తపోటు దినం

**జగిత్యాల మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి):**రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక వ్యాధులకు గురవుతారని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ డాక్టర్ మల్లేశం అన్నారు. శుక్రవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ రక్తపోటు దినం" అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భ ంగా రక్తపోటు పెరగడానికి కారణాలు, నియంత్రణకు మార్గాలు,రాకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ వరల్డ్ హైపర్ టెన్షన్ లీగ్ చొరవతో2005 లో ప్రారంభమై ప్రతి ఏటా మే 17 రోజున ప్రపంచ రక్తపోటు దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. రక్తపోటుకు కారణాలుగా పొగాకు ఉత్పత్తుల వాడకం,మధుమేహం ఉండడం,కొలెస్ట్రాల్ అధికమవడం,స్థూల కాయం,ఉప్పు అధిక వినియోగం,ఆల్కహాల్ సేవనం,అధిక మానసిక ఒత్తిడి,అనువంశిక కారణాలు లాంటివన్నారు. బి.పి.ని నియంత్రణకు ఆకు కూరలు,పాలు/పెరుగు,ఓట్ మీల్,అరటి పండ్లు,చేపలు ,గోధుమలు,టమాట,జొన్నలు,గ్రీన్ పీస్,ఉల్లి,బొప్పాయి పండు,ఉసిరి,మజ్జిగలను,ఓట్స్ లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఉప్పు,జంక్ ఫుడ్,చక్కర,కొవ్వులను పూర్తిగా తగ్గించాలన్నారు. పొగాకు,ఆల్కహాల్,ఉప్పు వాడకాలను కూడా పూర్తిగా తగ్గించాలన్నారు. వ్యాయామం,నడక,యోగ,ధ్యానం,6,7 గంటల మధ్య నిద్ర ఉండాలన్నారు. లిఫ్ట్ కు బదులు మెట్ల మార్గాన్ని ఆశ్రయించాలన్నారు. ఇంటి భోజనంను మాత్రమే తీసుకోవాలన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ బి.పి. అంటువ్యాధి కాదని,మన అలవాట్లతో నివారించడం,నియంత్రణ చేయవచ్చున్నారు. బి.పి.రాకుండా పరిపూర్ణమైన జీవన శైలిని పాటిస్తూ రక్తపోటు సమస్య లేని భారతాన్ని నిర్మించుటలో మనందరం సహకరిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి బొబ్బాటి కరుణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్ రావు,సత్యనారాయణ, రాజ్ గోపాల్ చారి, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,రాయికల్ అధ్యక్షుడు సాయన్న,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కథలాపూర్ అధ్యక్షుడు బాపు రెడ్డి,సారంగపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి,మేడిపల్లి కార్యదర్శి ఎం.డి.బురాణొద్దీన్,జిల్లా,డివిజన్,మండల,గ్రామాల సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత చెడు మార్గాల వైపు నడవవద్దు

**రాజన్న సిరిసిల్ల, మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు 17వ బెటాలియన్ లో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా పోలీస్ శాఖకు సంబంధించిన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పోలీస్ శాఖలో ఉపయోగించే ఆయుధాలు మొదలు అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు, యువతను క్రీడల వైపు ప్రోత్సాహించేందుకు,చేడు మార్గాల వైపు దారిమళ్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో నెల రోజుల పాటుగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణ శిబిరంలో ఉన్న విద్యార్థులకు పోలీస్ విధులు, పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, ఆయుధాలు, పోలీస్ సిబ్బంది తీసుకొనే శిక్షణ మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# స్నేహితులు మధ్య ఘనంగా టిడిపి నాయకులు సగురుపిల్ల రమేష్ జన్మదిన వేడుకలు





**విజయవాడ పశ్చిమ, మే 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం నాయకులు సగురుపిల్ల రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో రమేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహవంతుడైన రమేష్ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశం నిలబడే మంచి వ్యక్తిని కొనియాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కానున్నారని ఆయన చెప్పారు. ఇటీవల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం విజయవాడ పశ్చిమ లో సగురు పిల్ల రమేష్ గట్టి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సగురుపిల్ల రమేష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయం ఖాయమని , చంద్రబాబు మళ్ళీ సీఎం అవుతారని అన్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కౌన్సిలర్లతో కలిసి మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన -ముప్పు శ్రీనివాస్ రెడ్డి





**కీసర,నాగారం,మే,17:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లతో కలిసి నాగారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. 20వా వార్డ్ లోని దయర కుంట చెరువులో గుర్రపు డెక్క అకు ఎక్కువగా పెరగడంతో పరిసర కాలనీలు అయిన దత్తాత్రేయ కాలనీ, శివ శక్తి కాలనీ, బి ఏం ఆర్ కాలనీ, గోపీకృష్ణ కాలని, అరవింద నగర్ కాలనీ, మని ఎంక్లావ్ మొదలగు 18, 19, 20 వార్డ్ ల లోని అనేక కాలనీల వాసులు గుర్రపు డేక్క అకుతో పెరిగిన దోమల వలన మరియు మలేరియా, డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నారు. చెరువులో చెత్త వేయడం వలన మురుగు గుంటలాగ మారి దుర్వాసనతో చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీవాసులకు మనుగడ కష్టంగా మారింది. ఇందుకు గాను వైస్ ఛైర్మెన్ బండారు మల్లేశ్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ సుమిత్రా సురేష్, 23 జనవరి 2024 రోజు జరిగిన కౌన్సిల్ సమావేశములో దాయరకుంట చెరువు సమస్య గురించి చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ ను కోరడం జరిగింది. అప్పుడు జరిగిన సమావేశంలో తగు చర్యలు తీసుకుంటామని తీర్మానించిన తర్వాత కూడా గడిచిన 5 నెలలుగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ యుద్ధ ప్రణాళికగా ప్రజా ప్రయోజనాలు దృష్టితో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ సుమిత్ర సురేష్, 19వ వార్డు కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, 18 వ వార్డు కౌన్సిలర్ రంగా హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ నివాసంలో ఏం జరిగింది ?



**న్యూఢిల్లీ** ఆప్ ఎంపీ స్వాతి మాలిన్యాలు పై సీఎం కేజ్రివాల్ నివాసంలో దాడి జరిగింది అని గత కొన్ని రోజులుగా వార్త చక్కర్లు కొడుతుంది. ఈ సంఘటనపై అరవింద్ కేజ్రివాల్ స్పందించలేదన్న చర్చ జరుగుతుంది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు బీజేపీ ఈ మేరకు కేజ్రివాల్ స్పందనపై ప్రశ్నించారు. ఈ దాడిపై ఇప్పటి వరకు మౌనంగా ఉన్న ఆప్ స్వాతి మాలివాల్‌పై దాడి జరిగినట్టుగా చెబుతున్న రోజున కేజ్రీవాల్ నివాసంలోని సీసీ కెమెరాల్లో రికార్డయిన వీడియో క్లిప్పింగ్ ఒకటి ఇవాళ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నది. ఆ వీడియోలో కేజ్రీవాల్ భద్రతా సిబ్బందిని స్వాతి మాలివాల్ బూతు పదజాలంతో దూషించడం, 'గంజా సాలా' అని వ్యాఖ్యానించడం కనిపించింది. ఈ క్లిప్పింగ్‌నే ఆప్ తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేస్తూ.. 'స్వాతి మాలివాల్ కా సచ్' అనే క్యాప్షన్ తో పోస్ట్ చేసింది.మే 13న ఈ ఘటన జరుగగా ఆప్ ఇప్పటి వరకు స్పందించలేదు. స్వాతిమాలివాల్ కేజ్రివాల్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి తనపై దాడి చేశాడని మాలివాల్ పోలిసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై కేసు

■ కవిత ధైర్యంగా ఉన్నారు... ■ ఫాసిస్టు విధానాలపై పోరాటం కొనసాగిద్దామన్నారు ■ ఢిల్లీ లిక్కర్ కేసులో పీఎంఎల్ఏ వర్తించబోదు ■ పాలసీ అమల్లో పాల్గొన్న వారంతా నేరస్తులే అయితే కేంద్రం కూడా నేరం చేసినట్లే ■ మూడు రైతు నల్ల చట్టాలు ఎవరి ప్రయోజనం కోసం తెచ్చి ఉపసంహరించుకున్నారు? అవి తెచ్చినందుకు మోదీని కూడా అరెస్టు చేయాలి కదా ? ■ ఇలాంటి కేసులకు అదిరేది బెదిరేది లేదు ■ బీఆర్ఎస్ పార్టీని బెదిరించాలనుకుంటే అది బిజెపి భ్రమనే అవుతుంది ■ ఎమ్మెల్సీ కవితతో ములాఖాత్ అనంతరం బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాల్క సుమన్



**న్యూఢిల్లీ:** కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై కేసు పెట్టారని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. న్యాయవాదికి నోటీసులు ఇవ్వకుండానే జైలులోఉన్న కవితను సీబీఐ అరెస్టు చేసిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రౌజ్ అవెన్యూ కోర్టులో బెయిల్ పై విచారణ జరుగుతుండగానే రాత్రికి రాత్రికి జడ్జిని మార్చారంటే ఏ విధంగా వేధించాలని ప్రయత్నిస్తున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు. శుక్రవారం ఢిల్లీలోని తిహార్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ములాఖత్ అయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఏ రాష్ట్రమైన, దేశమైన ఆదాయాన్ని పెంచుకోవడానకి రకరకాల పాలసీలు చేస్తుంటాయని, ఆ క్రమంలో ఆదాయం పెంచుకోవడం కోసం ఢిల్లీ ప్రభుత్వం లిక్కర్ పాలసీ తీసుకొచ్చిందని, ఆ పాలసీల అమలులో పాల్గొన్న ప్రతి ఒక్కరు నేరస్తులవుతే కేంద్ర ప్రభుత్వం కూడా నేరం చేసినట్లు అవుతుంది కదా అని అడిగారు. "కేంద్రం రైతులకు సంబంధించి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చింది. ఆరు నెలల తర్వాత ఉపసంహరించుకున్నారు. మరి ప్రధాని నరేంద్ర మోదీ ఎవరి ప్రయోజనాల కోసం ఆ చట్టాలను తీసుకొచ్చారు ? మోదీని అరెస్టు చేయాలి కదా ?" అని ప్రశ్నించారు. నిర్దోషిగా నిందితులే నిరూపించుకోవాలని, అంత వరకు జైలులో పెట్టవచ్చన్న పీఎంఎల్ఏ చట్టంలో సెక్షన్ 50లో ఉన్న చిన్న నిబంధను అడ్డంపెట్టుకొని రాజకీయ ప్రత్యర్థులను గొంతు నొక్కే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. "టెర్రరిస్టులకు ఆర్థిక వనరులు చేరడం, డ్రగ్స్ రవాణాకు నిధుల వినియోగం, దేశ ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలించే చర్యలకు పీఎంఎల్ఏ చట్టం వర్తిస్తుంది." అని అన్నారు. ఈ కేసులో ఎక్కడా డబ్బు దొరకలేదని గుర్తు చేశారు. దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్న రూ. 100 కోట్లు ఎక్కడ అని అడిగారు. డబ్బు స్వాధీనం చేసుకోకుండా వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అలాంటప్పుడు కేసుకు పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు. అంచం డిమాండ్ చేసినట్లు కూడా ఈ కేసులో లేనప్పుడు అవినీతి నిరోధక చట్టం ఎలా వర్తింపజేశారని అడిగారు. సహనిందుల నుంచి, అప్రూవర్ల నుంచి బలవంతంగా వాంగ్మూళాలను తీసుకొని కవితను నిందితులుగా చేశారని అన్నారు. అన్ని వ్యవస్థలను తన నియంత్రణలో ఉంచుకొని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని అన్నారు. కేసులో ఇతరులను ఇరికివ్వడానికి వాళ్ల పేర్లను చెప్పాలని, వీళ్ల పేర్లను చెప్పాలని దర్యాప్తు సంస్థలు ఒత్తిడి చేసినట్లు కవిత తమకు చెప్పారని వెల్లడించారు. అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వా శర్మ, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఛగన్ భుజబల్, ప్రఫుల్ పటేల్ వంటి వారిపై ఉన్న కేసులు ఎందుకు ముందుకు సాగలేదని ప్రశ్నించారు. బీజేపీలో చేరిన వారి కేసులు ముందుకు సాగబోవడం లేదని, బీజేపీ అడుగులకు మడుగులు ఒత్తని వారో వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం కోర్టులను కూడా భయపెట్టిస్తున్నదని ఆరోపణ చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ కేసీఆర్ ని, బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇలాంటి కేసులతో బెదిరిస్తారనుకుంటే అది బీజేపీ భ్రమనే అవుతుందని స్పష్టం చేశారు. కవిత గారు ధైర్యంగా ఉన్నారని, ఇలాంటి కేసులను అదిరేది, బెదిరేది లేదని తేల్చిచెప్పారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై , ఫాసిస్టు విధానాలపై ఇంకా గట్టిగా పోరాడుదామని కవిత గారు అన్నారని వెల్లడించారు. న్యాయపరంగా కేసులను ఎదర్కొంటామని ప్రకటించారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించామని, తప్పకుండా న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఫాసిస్టు, దుర్మార్గమైన ప్రభుత్వం ఉందని, దళితులు, రైతులు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళల సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడని బీజేపీ పార్టీ... ప్రతిపక్ష నాయకులపై సీబీఐ, ఈడీ దాడులతో భయపెట్టి లొంగదీసుకొన నయా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ దెబ్బతింటుందని, ఈ ఎన్నికల్లో బీజేపికి 200-220 సీట్లు మించబోదని, రాబోయేది సంకీర్ణ యుగమని అన్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కి, కేసులు పెట్టి రాజకీయంగా తమకు అనుకూలంగా మలుచుకోవాలని బీజేపీ భావించిందని, అదే వాళ్లకు నష్టం జగరబోతుందని అన్నారు. కేసులను ఎదర్కొంటూ, ఎంతటి నిర్బంధాన్ని అయినా భరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిబలడుతుందని తెలిపారు.

# అధికారులంతా వైసీపీకే కొమ్ముకాశారు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, : మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)**తాజా ఎన్నికల్లో అధికారులెవరూ తమకు సహకరించలేదని నెల్లూరు జిల్లా ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. వారంతా వైసీపీకే కొమ్ముకాశారని ఆరోపించారు.పోలింగ్ కేంద్రాల వద్ద సరైన బందోబస్తు ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక మండలం మర్రిపాడులో ఒకటి నుంచి పది పోలింగ్ కేంద్రాల్లో నాటుబాంబుల సంస్కృతి ఉందని, అలాంటి చోట్ల మహిళా కానిస్టేబుళ్లను నియమించారన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే తప్ప భద్రత గురించి పట్టించుకునే నాథుడే లేదని దుయ్యబట్టారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ ఏజెంట్లను అప్రమత్తం చేసి వేల ఓట్లు రిగ్గింగ్ కాకుండా అడ్డుకున్నామన్నారు. జూన్ 4న వెలువడే ఫలితాల్లో కూటమి ప్రభుత్వమే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు ప్రజల సంక్షేమం పట్టదు..మేకవన్నె పులిలా తిరిగారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని ప్రత్యక్షంగా చెప్పాను. జగన్ రాష్ట్రాన్ని దోపిడీ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రాజ్యాంగ విరుద్ధమైనది. పాలనానుభవం కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

## నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**విజయవాడ పశ్చిమ మే 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఉదయం పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు, ఏలూరు రోడ్, పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, జి ఎస్ రాజు రోడ్ లో పర్యటించి పారిశుద్ధ నిర్వహణ పరిశీలించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అయినా ఎక్సెల్ ఎక్సెల్ ప్లాంట్లో వ్యర్థాల నిర్వాహణ పరిశీలించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ నగరంలో ఎల్లప్పుడూ పరిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా జరగాలని ఎటువంటి జాప్యం జరగరాదని, ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడకూడదని, ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో మరింత పటిష్టమైన పారిశుద్ధ్య నిర్వహణ జరగాలని, ఎప్పటికప్పుడు రోడ్డుపైనున్న వ్యర్థాలను కాలువలో సిల్టను తొలగించాలని, తాగునీటిలో అయినా దోమల వల్ల అయినా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడరాదని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తోపాటు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొకహ్వాల్ పాల్గొన్నారు.

# తిరుపతిలో మీడియాపై లాఠీచార్జికి పాల్పడిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోండి

## ఈసీకి, డీజీపీకి ఏపీయూడబ్ల్యూజే వినతి

**అమరావతి : మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద మీడియా ప్రతినిధులపై లాఠీ చార్జీకి పాల్పడిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్‌లు రాష్ట్ర ఎన్నికల సంఘ ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాకు, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారిద్దరికీ ఈ మెయిల్ ద్వారా వినతిపత్రం పంపారు. తిరుపతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద ఈవీఎం బాక్సులు భద్రపరుస్తున్న సమయంలో ఈనెల 14వ తేదీ టీడీపీ, వైసీపీ వర్గీయులు ఘర్షణ పడ్డారు. సమాచారం తెల్సుకున్న మీడియా ప్రతినిధులు ఘటనాస్థలికి చేరుకుని, అక్కడ జరిగే ఘటనను కవర్ చేస్తుండగా, ఫొటో జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీ చార్జీ చేశారు. మీడియా ప్రతినిధులమని చెపుతున్నా పట్టించుకోకుండా వారిని చితకబాదారు. వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి హెచ్చరిక నేపథ్యంలో ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా కార్యదర్శి పి.నరేంద్రకు వ్యక్తిగత భద్రత కల్పించాలని, ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతంగాకుండా పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు.

# స. హ చట్ట సంస్థ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇమ్రాన్ అలీ ఖాన్

**హిందూపురం : మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాచార హక్కు చట్ట సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇమ్రాన్ అలీ ఖాన్ కు శుక్రవారం ఉత్తర్వుల కాపీను వ్యవస్థాపకుడు కొట్లపల్లి బాబా అందచేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలపై పోరాడేందుకు తమ సంస్థ ముందు ఉంటుందని పేర్కొన్నారు.

# పెట్రోల్ పోసి ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితునికి యావజ్జీవ కఠిన కారాగారా శిక్ష విధించిన

## గౌరవ 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు (ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ విజయవాడ)

**గన్నవరం,మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా, గన్నవరం పోలీస్ స్టేషన్ నందు నమోదైన క్రైం నెంబర్119/2020 సెక్షన్ 302 ఐపీసీ కేసులో నిందితుడైన కొడవలి శివ అలియాస్ నాని, అజ్జంపూడి గ్రామం, గన్నవరం. నిందితునికి గౌరవ 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు (ఫాస్ట్రాక్ కోర్టు ) విజయవాడ డి.లక్ష్మి గారు యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్ష మరియు రూ. 1000/- జరిమానా విధించడమైనది.విచారణలో: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం అజ్జంపూడి గ్రామం, సి.ఎస్.ఐ. చర్చి వద్ద నివాసం ఉండే తాడంకి జోజిబాబు, తండ్రి బాబురావు, వయస్సు 34 సంవత్సరాలు, కులం మాదిగ అను అతను ది.12.03.2020వ తేదీ ఉదయం 6.00 గంటల సమయంలో తన తమ్ముడు తాడంకి నాగబాబు (21 సం!!) వి.కె.ఆర్. కాలేజ్ రోడ్డుకు భహిర్ భూమికి %ూా16జణ%0040 నెంబర్ గల హొండా షైన్ వేసుకుని వెళ్లగా ఉదయం 6.30 గంటల సమయంలో చుట్టుప్రక్కల వాళ్ళు తన తమ్ముడు మంటలలో కాలిపోతున్నాడు అని చెప్పడంతో వెంటనే వెళ్లి చూడగా, తన తమ్ముడు నాగబాబు కాలిన గాయాలతో మాట్లాడలేని పరిస్థితిలలో పడి ఉండటంతో వెంటనే పోరంకి కామినేని హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం జాయిన్ చేయడమైనది. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ నందు జాయిన్ అయ్యి చికిత్స పొందుతూ ది.16.03.2020వ తేదిన మృతి చెందినాడు.అంతట తన తమ్ముడికి ఇలా జరగడానికి గల కారణం అదే గ్రామానికి చెందిన కొడవలి శివ తన భార్యతో అక్రమ సంబంధం ఉన్నదనే అనుమానంతో తన వద్దకు వచ్చి నీ తమ్ముడు జాగ్రత్తలో పెట్టుకోక పోతే చంపేస్తానని 2 నెలల క్రితం బెదిరించినాడనీ పోలీసులకు తెలిపారు. ఈ క్రమంలో నిందితుడు శివ పదకం ప్రకారం వి.కె.ఆర్. కాలేజ్ రోడ్డుకు ఉదయం 6.00 గంటల సమయంలో భహిర్ భూమికి వెళ్లిన తన తమ్ముడు నాగబాబును కళ్ళలో కారం కొట్టి, తనతో ప్లాస్టిక్ బాటిల్లో తెచ్చుకున్న పెట్రోల్ తన తమ్ముడిపై పోసి అంటించి తన తమ్ముడు మరణానికి కారణం అయిన కొడవలి శివ పై చర్య తీసుకోవలసినదిగా గన్నవరం

# క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి



**పుంగనూరు ,మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలు క్రమం తప్పకుండా వ్యాయామం చేసినట్లయితే రక్త పోటు రాకుండా అరికట్టవచ్చునని వైద్యాధికారి జానకిరావు తెలియజేశారు. ఈ సందర్భంగా పుంగనూరు నియోజక వర్గం పులిచెర్ల మండలం కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని నిర్వహించారు. రక్తపోటుపై ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలన్నారు. అధిక ఒత్తిడి, ఊబకాయం, సరైన ఆహార అలవాటు లేకపోవడంతోనే రక్తపోటు వస్తుందన్నారు.

# గ్రామ సభ నిర్వహించిన ఎస్ఐ



**పుంగనూరు ,మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి )**పుంగనూరు నియోజకవర్గంలోని సోమల మండలం లోని కందూరు గ్రామంలో ఎస్సై వెంకట నర్సింహులు శుక్రవారం సాయంత్రం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఎవరైనా అనుమానంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అంతేకాకుండా అనవసర గొడవలకు తావివ్వకుండదని సూచించారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్న సంగతి ప్రజలకు తెలిపారు

# తాడిపత్రి, పల్నాడు ఘటనలపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



**అమరావతి, మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** తాడిపత్రి, పల్నాడులో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృందం కోరింది. ఈ మేరకు శుక్రవారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ సరళి చూసిన తర్వాత పలుచోట్ల తెలుగుదేశం శ్రేణులు పోలీసుల అండతో పేట్రేగిపోయారని మల్లాది విష్ణు ఆరోపించారు. తాడిపత్రి ఘటనే ఇందుకు ఓ ఉదాహరణగా చెప్పుకొచ్చారు. అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పోలీస్ బలగాలు స్థానిక శాసనసభ్యుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిపై దాడి చేయడం బాధాకరమన్నారు. మహిళలు ఉన్నారని కూడా చూడకుండా ఫర్నీచర్ ను ధ్వంసం చేసి.. హింసాత్మకంగా ప్రవర్తించారన్నారు. అడిషనల్ ఎస్పీ రామకృష్ణ డైరక్షన్లోనే పోలీసులు ఇంటిపై దాడి చేశారని.. దీనిపై సీసీ ఫూటేజీతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందజేశామన్నారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి.. రామకృష్ణ చౌదరిని సస్పెండ్ చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. పోలీస్ శాఖ అంటే తమకు ఎంతో గౌరవమని.. కానీ కొన్ని ప్రాంతాలలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని మల్లాది విష్ణు అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎక్కడైతే పోలీస్ అధికారులను కూటమి బదిలీ చేయించిందో.. ఆ ప్రాంతాలలోనే అధికంగా ఘర్షణలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా పల్నాడులో పోలీసుల వైఫల్యం కారణంగా.. గురజాల కొత్తగణేశ్వరపాడులోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ దేవాలయాలలో తలదాచుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో, ప్రజలకు రక్షణ కల్పించడంలో అక్కడి పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని.. దీనికి కచ్చితంగా ఐజీ నైతిక బాధ్యత వహించాలన్నారు. ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠిని సస్పెండ్ చేయవలసిందిగా ఈసిని కోరినట్లు తెలిపారు. తెలుగుదేశం రౌడీ మూకల కారణంగా రాష్ట్రంలో ఎక్కడా దళిత, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని మల్లాది విష్ణు అన్నారు. రాయచోటిలో నాయిబ్రాహ్మణ సోదరుడు వెంకటేశ్వరరావు ఇంటిపై దాడి., బనగానపల్లిలో దుర్గా అనే బలహీన వర్గాల నాయకుడిపై దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా దాడులు, అల్లర్లు, హింసను ప్రేరేపిస్తూ.. తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనలన్నింటిపై సమగ్ర విచారణ జరిపి.. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణాన్ని నెలకొల్పాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రావెల కిషోర్ బాబు, అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి ఉన్నారు.

# అధికారులను మార్చిన చోటే అల్లర్లు - మంత్రి బొత్స సత్యనారాయణ



**విశాఖపట్నం :మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల కమిషన్ నియమించిన రిటైర్డ్ పోలీసు అధికారి ఏక పక్ష నిర్ణయంపై గవర్నర్‌ను కలిసినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అధికారి మార్పులో జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల కొన్ని ఘటనలు జరిగాయని, అందుకే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఏ ప్రాంతంలో అధికారుల మార్పిడి జరిగిందో అక్కడే అల్లర్లు జరిగాయని అన్నారు. తొందరపాటు నియమకాల వల్ల హింసాత్మక ఘటనలు జరిగాయని మంత్రి బొత్స పేర్కొన్నారు. అధికారులను నియమించేటప్పుడు వాళ్ల పూర్వపరాలు తెలుసుకోవాలని తెలిపారు. రాజకీయ కక్షతో హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. హింసా ఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు కక్షపూరిత చర్యలు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనవసరంగా తమపై నిందలు వేయడం సరికాదని అన్నారు. హింసాకాండకు వైఎస్సార్‌సీపీ పూర్తి వ్యతిరేకమని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం హింసను ప్రేరేపించవద్దని అన్ని పార్టీలను కోరుతున్నట్లు చెప్పారు.పోలీసులు ఏ రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా నిస్పక్షపాతంగా పనిచెయ్యాలన్నారు. మళ్లీ అధికారంలో వచ్చేది తామనేనని అన్నారు బొత్స సత్యనారాయణ. 175 సీట్లకు దగ్గరగా గెలవబోతున్నామని చెప్పారు. జూన్ 9న విశాఖలోనే సీఎంగా వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. 'టీడీపీ ఫలితాల పై ఢీలా పడింది. అందుకే మహానాడు వాయిదా వేసుకున్నారు. ఉత్తరాంధ్రలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చిన్న చిన్న సంఘటనలను ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వాడే ప్రయత్నం చేయొద్దు. పోలీసులు కూడా న్యాయ బద్దంగా వ్యవహరించండి. రాజకీయ పార్టీలు హింసను ప్రోత్సహించవద్దు. వైయస్సార్ సీపీ అలాంటి హింసలు ప్రోత్సహించదు. నిన్న విశాఖ పార్లమెంట్ పరిధిలో జరిగిన ఓ ఘటనను రాజకీయం చేస్తున్నారు. త్వరలో విశాఖ కేంద్రంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రారంభిస్తున్న దశలో విశాఖ ప్రశాంతతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విశాఖ ప్రశాంతతను కాపాడాలని కోరుకుంటున్నా. రాజకీయ నాయకునిగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం రావాలని కోరుకోవాలి. కానీ రాష్ట్ర ప్రయోజనాల రీత్యా మా పార్టీ సీట్లు అవసరం వుండేలా కేంద్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నా. ఉత్తరాంధ్ర లో 34 సీట్లు వస్తాయి. ప్రజా తీర్పు ఆధారంగా విశాఖ పరిపాలన రాజధాని చేయాలని కోర్టును కూడా కోరుతామని పేర్కొన్నారు.

# రానున్న అయిదేళ్లలో పవన్ సీఎం అవుతారా...లాజిక్ ఇదే !?



**అమరావతి మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయం పండే ఎన్నికలుగా 2024 ని అంతా భావిస్తున్నారు. కేవలం పవన్ మాత్రమే కాదు ఆయన వెనక ఉన్న బలమైన సామాజిక వర్గం ఆశలను తీర్చే ఎన్నికలుగా కూడా చూస్తున్నారు. ఏపీలో ఇపుడు హోరా హోరీగా పోరు సాగింది. ఎవరికైనా మెజారిటీ భారీగా దక్కదు అని సర్వేలతో పాటు అంచనాలూ ఘోషిస్తున్నాయి.ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినా మ్యాజిక్ ఫిగర్ కి ఒకటి రెండు సీట్లు అదనంగా సాధిస్తారు తప్ప అంతకు మించి రావు అని కూడా అంటున్నారు. ఇలా కనుక చూస్తే ఏపీలో టీడీపీ కూటమికి బొటాబొటీ మెజారిటీ వచ్చి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ వస్తే మాత్రం ఏపీ రాజకీయాలు పూర్తిగా కొత్త టర్న్ తీసుకుంటాయని అంటున్నారు.అదెలా అంటే ఏపీలో రాజకీయాలను బీజేపీ పూర్తిగా తన చేతుల్లోకి తీసుకునేలా అని అంటున్నారు. టీడీపీ కూటమికి బొటా బొటీ మెజారిటీ అంటే అందులో టీడీపీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ కి సరిపడా 88 సీట్లు రానట్లే అని అంటున్నారు. అపుడు అసలైన రాజకీయ చెలగాట స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు.కేంద్రంలో మోడీ పవన్ కళ్యాణ్ ని సీఎం గా చేయమని కూటమి పెద్దలను ఆదేశించే అవకాశాలు అయితే కచ్చితంగా ఉంటాయని అంటున్నారు. ఇక్కడ మరో ముచ్చట కూడా జరగబోయే అవకాశం ఉంది అని అంటున్నారు. అదేలా ఉంటే ఏపీలో వైసీపీకి 75, టీడీపీకి 75 సీట్లు వచ్చి జనసేనకు 15 సీట్లు బీజేపెకి నాలుగైదు సీట్లు వస్తే మాత్రం మోడీ ఏపీ రాజకీయాల్లో ఎంట్రీ తప్పకుండా ఇస్తారు అని అంటున్నారు.పవన్ ని సీఎం గా చేయమని ఆయన చంద్రబాబు మీద ఒత్తిడి తెస్తారని అలా కుదరకపోతే మాత్రం జగన్ తో అయినా ఒప్పించి పవన్ ని సీఎం చేసేలా అటు వైపు నుంచి కూడా వ్యూహరచన చేస్తారు అని అంటున్నారు. ఏపీలో మ్యాజిక్ ఫిగర్ కి 88 సీట్లు అవసరం పడుతుంది. దానికి కొంచెం దూరంలో టీడీపీ వైసీపీ నిలబడితే మోడీ జగన్ చంద్రబాబులను పిలిచి మాట్లాడి ఒప్పించి అయినా పవన్ కి సీఎం అయ్యే చాన్స్ ఇప్పిస్తారు అని అంటున్నారు.ఒకవేళ మోడీ చేసే ప్రతిపాదనకు ఈ ఇద్దరు నేతలు ఒప్పుకోకపోతే మాత్రం వారి మీద ఉన్న కేసులతో అయినా భయపెట్టి ఒత్తిడి తెస్తారని ఆ నైపుణ్యం బీజేపీ పెద్దలకు ఉందని అంటున్నారు. ఏపీ వరకూ చూస్తే బీజేపీ తనదైన రాజకీయాలను చేయాలని ఉబలాట పడుతోంది. అందులో పవన్ ని ముందు పెట్టి తన గేమ్ స్టార్ట్ చేసినా చేయవచ్చు అని అంటున్నారు. ఇప్పటి దాకా ఏపీ రాజకీయాలు బీజేపీకి ఒక విధంగా పట్టు చిక్కేలా లేవు.2014లో చంద్రబాబు సీఎం అయ్యేనాటికి కదు బలంగా ఉన్నారు. దాంతో ఆయనను కదపలేని పరిస్థితి. 2019లో జగన్ రెట్టింపు బలంతో ఉన్నారు. దాంతో ఏమీ అనలేని పరిస్థితి. ఈసారి ఎవరికీ మెజారిటీలు రాకపోతే కేంద్రం చక్రం తిప్పే అవకాశాలు మెండుగా ఉంటాయని అంటున్నారు. నిజానికి ఇలాంటి విషయాలలో బీజేపీ సిద్ధహస్తురాలు అని కూడా అంటున్నారు.మహారాష్ట్ర. గతంలో కర్నాటక మధ్యప్రదేశ్ లలో జరిగిన సంఘటనలు ఒక పెద్ద నంబర్ తో ఎమ్మెల్యేలు ఫిరాయించడాలూ అన్నీ చూస్తే బీజేపీ పొలిటికల్ మ్యాజిక్ ఏంటి అన్నది అర్ధం అవుతుంది అని అంటున్నారు. ఏపీలో ఏ పార్టీకి మెజారిటీ రాని పరిస్థితి వస్తే మాత్రం కచ్చితంగా పొలిటికల్ అడ్వాంటేజ్ గా బీజేపీ తీసుకుంటుంది అని అంటున్నారు.ఒకవేళ పార్టీల అధినాయకత్వాల నుంచి వీలు కాకపోతే ఆయా పార్టీలలో ఏక్ నాథ్ షిండేలను కూడా తయారు చేయగల కెపాసిటీ బీజేపీకి ఉందని అంటున్నారు. గతంలో ఒక ఏపీ బీజేపీ నేత అయితే తమకు ఏపీలో ఏక్ నాథ్ షిండేలు చాలా మంది ఉన్నారని చెప్పారు కూడా.మొత్తం మీద చూస్తే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని సీఎం గా చేయాలని చెప్పి బీజేపీ ఏపీ రాజకీయాల్లో పట్టు సాధించేందుకు చూస్తుందని అంటున్నారు. ఏపీలో వైసీపీకి టీడీపీకి కనుక ఫుల్ మెజారిటీ రాకపోతే బీజేపీ గేమ్ ప్లాన్ ని తట్టుకోవడం బాబు జగన్ లకు కష్టసాధ్యమే అని అంటున్నారు. ఇక పవన్ ఏ విధంగా సీఎం అవుతారు అన్న దాని మీద జనసేన యూత్ వింగ్ లో ఈ విషయాల మీద పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. అంతే కాదు ఏపీలో హంగ్ వస్తే కనుక పవన్ కింగ్ అని వారే ప్రకటిస్తున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

■ వైసీపీ క్యాబినేట్ లో ఉన్న 40 మంత్రులు ఓడిపోతున్నారు ■ వైసీపీకి ఘోర పరాజయం తప్పదు ■ జగన్ రెడ్డి మాటల్లో ఓటమి భయం స్పష్టమైంది ■ భారీ మెజార్టీతో కూటమి అధికారంలోకి రావడం ఖాయం ■ వైసీపీ నేతలు దోచుకున్న సొమ్ములు కక్కిస్తాం ■ అరాచకాలకు కారకులైన వైసీపీ నేతలు, సహకరించిన అధికారులను జైలుకు పంపిస్తాం

■ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**మంగళగిరి,మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్ రెడ్డి మాటలే వైసీపీకి ఓటమిని స్పష్టం చేశాయని... దాన్ని కప్పిపుచ్చి కార్యకర్తలను మభ్య పెట్టేందుకు సజ్జల ప్రయత్నిస్తున్నాడని, అందుకే నేడు మీడియా ముందుకు వచ్చి అబద్దపు ప్రచారాలకు తెరలేపాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి మాటలను వైసీపీ కార్యకర్తలు నమ్మడంలేదు. నేడు పెద్దారెడ్డి ఇంటిపై టీడీపీ నేతలు దాడి చేశారని ఏపీ గోబెల్స్ సజ్జల అసత్య ప్రచారానికి తెరలేపాడు. ముఖ్యమంత్రి లండన్ పారిపోతున్నాడు. పెద్దిరెడ్డి పీఎల్ ఆర్ కంపెనీ వెహికిల్స్ ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు తరలిస్తున్నారు. సజ్జల సొల్లు కబర్లు ఎవరూ నమ్మరు. కేఏపాల్ కాన్ఫిడెన్స్ ఎలా ఉందో... జన్ రెడ్డి కాన్ఫిడెన్స్ కూడా అంతే స్థాయిలో ఉంది. సోషల్ మీడియాలో ట్రోల్స్ ఇది స్పష్టం చేస్తున్నాయి. ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు వైసీపీ నేతలు మానుకోవాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్టే వైసీపీని ముంచింది. తాత ముత్తాలు ఇచ్చిన భూములను కొట్టేయాలని, దోచుకోవాలని చేసిన చట్టమే వైసీపీకి ఉరితాడు అయ్యింది. ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది. ఆ తిరుగుబాటు ఫలితమే జనసునామి. జనసునామి దెబ్బకు వైసీపీ నేతల ఒళ్లు గగ్గుర్లు పుడుతున్నాయి. వైసీపీ 40 మంత్రుల్లో ఒక్కరు కూడా దైర్యంగా మీడియా ముందుకు వచ్చి గెలుస్తామని మాట్లాడటంలేదు. వైసీపీ 40 మంత్రులు ఓడిపోతున్నారు. దివ్యాంగుడిపై దాడి చేసిన డీఎస్పీ చైతన్యను ఇంతవరకు ఎందుకు సస్పెండ్ చేయకుండా సీఎస్, డీజీపీలు కాపాడుతున్నారు. విశాఖలో మహిళల తలలు పగల కొట్టారు. పల్నాడులో సర్పంచ్ ఇంటిపై దాడిచేశారు. వీటికి ఈ జవహర్ రెడ్డి, సజ్జల, పోలీసు డిపార్ట్ మెంట్ ఏమి సమాధానం చెబుతుంది. జగన్ రెడ్డి హింసకు కొమ్ముకాసిన అధికారులు ఈసీ చర్యలకు బలైయ్యారు. మళ్లీ కూటమిపై అసత్య ప్రచారం చేస్తున్నారు. వైసీపీకి ప్రతిపక్ష కూడా హోదా దక్కదు. సజ్జల ఎత్తిపోయే మాటలు మాట్లాడుతున్నాడు. ఓటమి భయం సజ్జల కళ్లలో కనిపిస్తుంది. పిరికితనం కనిపిస్తుంది. జగన్ రెడ్డి లండన్ పోయి వస్తాడోలేదో అన్న సందేహం కూడా సజ్జల మాటల్లో కనిపిస్తుంది. సజ్జల భార్గవ్ రెడ్డి జెండా ఎత్తి హైదరబాద్ వెళ్లిపోయాడు. వైసీపీ సోషల్ మీడియా దుకాణం బంద్ అయ్యింది. జగన్ మాటలతో కార్యకర్తలకు నమ్మకం రాకపోవడంతో నేడు సజ్జల మీడియా ముందుకు వచ్చి అసత్యాలు మాట్లాడుతున్నాడు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ఓడిపోతున్నామన్న ఫ్రస్టేషన్ లో అరాచకాలు సృష్టించి టీడీపీ కార్యకర్తలు నాయకుల రక్తం చూసిన జగన్ రెడ్డి, ఆయన తాబేదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయ్ రెడ్డి, జవహర్ రెడ్డి, రఘురామిరెడ్డి, ఆంజనేయులు ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ సత్యనారాయణ లాంటి అధికారులు, నాయకులు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సిద్ధం పాటలు పెట్టుకుని డ్యాన్స్ లు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు పాస్ పోర్టులు, వీసాలతో పారిపోయే కార్యక్రమాల్లో ఉన్నారు. ప్రజల్లో వచ్చిన చైతన్యంతో రాష్ట్రంలో సిద్ధం స్టికర్లు తీసేస్తున్నారు. వైసీపీ బ్యానర్లు తొలగిస్తున్నారు. దోపిడీ, అరాచక పాలనకు ఓటు రూపంలో చరమగీతం పాడారు. ఓట్ల సునామీలో వైసిపి కొట్టుకు పోతుంది. దీంతో సజ్జలకు కళ్లు బైర్లు కమ్మి పిచ్చి ప్రేలాపనలు కూస్తున్నాడు. జగన్ రెడ్డికి పిచ్చి పీక్ స్టేజ్ కి వెళ్లిందని జగన్ రెడ్డి మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారు. ఎన్డీఏ కూటమికి ప్రచార వెల్లువలో వైసీపీ కొట్టుకు పోయింది. వైసీపీ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. వైసీపీ గుండాల ఇళ్లలో పెట్రోలు బాంబులు పెట్టుకుని దాడులు చేస్తున్నారంటే.. వైసీపీ నేతలు ఏవిదంగా హింసను నమ్ముకున్నారో స్పష్టం అయ్యింది. వైసీపికి ఓటమి ఖాయమని.. కూటమి గెలిస్తే కటకటాల్లోకి పోవాల్సి వస్తదని ఎలక్షన్ సెద్యూల్ వచ్చే ముందే రఘురామిరెడ్డి ఏవిధంగా ఫైళ్లు తగలబెట్టాడో, నేడు ఈ-ఆఫీసులో లో కీలక డాక్యుమెంట్లు మాయం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.

# మహానాడు వాయిదా వెనక మతలబేంటి ?

**అమరావతి మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** పసుపు పార్టీ టీడీపీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు వేడుకలను ఈసారి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వాయిదా వేశారు. ప్రతి ఏటా రెండు లేదా మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన తీర్మానాలు చేయడం ఆనవాయితీ. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇది కొనసాగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో దానిని వాయిదా వేయడంతో చర్చ మొదలయింది.కరోనా కారణంగా రెండేళ్లపాటు అసలు మహానాడును పార్టీ నిర్వహించలేదు. 2014 మే 16న ఎన్నికల ఫలితాలు వచ్చి టీడీపీ విజయం సాధించినా మహానాడును నిర్వహించలేదు. 2019 మే 23న ఎన్నికల ఫలితాలలో టీడీపీ పరాజయం పాలయింది. దీంతో అప్పుడు కూడా మహానాడును నిర్వహించుకోలేదు. రెండేళ్ల క్రితం 2022లో ప్రకాశం జిల్లాలో, 2023లో రాజమండ్రిలో మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నిర్వహించింది.ఈ ఏడాది మే 13తో తెలంగాణ, ఆంధ్రలలో పోలింగ్ ముగిసింది. జూన్ 4న శాసనసభ, లోక్ సభ ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ప్రతి ఏటా మే నెల 27 – 29 తేదీల మధ్యన మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అయితే ఈ సారి జూన్ 4వ తేదీన కౌంటింగ్ కోసం పార్టీ నేతలు, కార్యకర్తలు సిద్దం కావాల్సి ఉంటుంది. ఇప్పటికే 60 రోజుల ఎన్నికల ప్రచారంలో రాత్రి, పగలు కష్టపడి పనిచేసిన లీడర్లు, క్యాడర్ ఇప్పుడు రిలాక్స్ మోడ్ లో ఉన్నారు.ఈ నేపథ్యంలో వెనువెంటనే మహానాడు అంటే రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులను సిద్ధం చేయాలి. ఎన్నికల తరువాత చోటు చేసుకుంటున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో శాంతిభద్రతల సమస్య కూడా నెలకొన్నది. ఇప్పుడు మహానాడు అంటే దాని ప్రభావం కౌంటింగ్ మీద పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే కేవలం గ్రామగ్రామాన పార్టీ జెండాలు ఎగురవేసి రక్తదానాలు, అన్నదానాలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. జూన్ 4 ఎన్నికల ఫలితాలను బట్టి మహానాడు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని చెబుతున్నారు.

# లోకేష్ సీఎం అయ్యే చాన్స్ ఉందా ?

**అమరావతి మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆ పార్టీకి చంద్రబాబు తరువాత పగ్గాలు చేపట్టాల్సిన వారు. చంద్రబాబుకు అసలైన రాజకీయ వారసుడు. ఇప్పటికే బాబు మంత్రివర్గంలో కీలక శాఖలు చూసిన మంత్రిగా లోకేష్ ఉన్నారు. ఇక 2019లో టీడీపీ వరసగా రెండవసారి అధికారంలోకి వచ్చి ఉంటే లోకేష్ ముఖ్యమంత్రి అయి ఉండేవారు అని అప్పట్లోనే ప్రచారం సాగింది.అయితే ఆనాడు వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చింది. దాంతో టీడీపీ కలలు అలాగే ఉండిపోయాయి. ఇపుడు టీడీపీ కూటమి కట్టింది. ఈసారి ఏపీలో అధికారం తమదేనని దృఢ విశ్వాసంతో ఉంది. దాంతో ఈసారి అధికారంలోకి టీడీపీ వస్తే లోకేష్ ఆశలు తీరుతాయా ఆయన ముఖ్యమంత్రి అవుతారా అన్న చర్చ పార్టీ లోపలా బయటా సాగుతోంది.ఈసారి ఎన్నికలు లోకేష్ జాతకాన్ని కీలక మలుపు తిప్పుతాయని టీడీపీలో యువ నాయకులతో పాటు సోషల్ మీడియా వింగ్ కూడా బలంగా విశ్వసిస్తున్నారు. టీడీపీకి సొంతంగా 105 సీట్లు పైన వస్తే కచ్చితంగా లోకేష్ ని సీఎం గా చేస్తారు అని టీడీపీ వర్గాలు అంటున్నాయి.ఒకవేళ టీడీపీకి సోలోగా మ్యాజిక్ ఫిగర్ కి సరిపడా సీట్లు రాకపోతే కూటమితోనే అధికారం చేపడితే మాత్రం చంద్రబాబే సీఎం అవుతారు అని అంటున్నారు. కూటమి మద్దతు అపుడు అతి కీలకం అవుతుంది. ఒకవేళ కూటమి సీఎం అభ్యర్థిగా లోకేష్ ని ప్రకటిస్తే బీజేపీ జనసేన కూటమి నుంచి బయటకు వెళ్ళిపోతాయని అంటున్నారు.బీజేపీ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఉంటుంది. జనసేనలో అయితే పవన్ కళ్యాణ్ చంద్రబాబు అనుభవాన్ని చూసి మాత్రమే మద్దతు ప్రకటించారు అని అంటున్నారు. దాంతో లోకేష్ ని సీఎం చేస్తామంటే ఆ రెండు పార్టీలూ ససేమిరా ఒప్పుకోవు అని అంటున్నారు.అయితే టీడీపీ వరకూ చూస్తే చంద్రబాబు మూడు సార్లు సీఎం చేశారు. ఆయన తానుగా పదే పదే చెప్పుకున్నట్లుగా ఈ పదవి అన్నది కొత్త కాదు, పైగా బాబు ఈసారి పూర్తి స్థాయిలో కష్టపడింది కూడా లోకేష్ కోసమే అన్న మాట ఉంది. లోకేష్ సీఎం అయితే చూడాలన్నది కూడా బాబులో ఆశ ఉంది. అంతే కాదు తన సమక్షంలోనే లోకేష్ ని సీఎంగా చేస్తే అటు పార్టీ కూడా పూర్తిగా లోకేష్ కంట్రోల్ లోకి వస్తుందని మరింత కాలం టీడీపీ మనుగడ సాగించడానికి అది బలమైన పునాది వేసినట్లా అవుతుందని బాబు సహా టీడీపీ పెద్దలు భావిస్తున్నారుట.అంతే కాదు ఈసారి ఎన్నికల వరకూ ఓకే అయినా 2029 ఎన్నికలను ఎదుర్కోవాలి అంటే మాత్రం లోకేష్ ని సీఎం గానే ప్రాజెక్ట్ చేయాల్సి ఉంటుంది అని అంటున్నారు అలా జరగకపోతే పార్టీకి కూడా ఇబ్బంది వస్తుందని అంటున్నారు. టీడీపీకి కూడా చాలా కష్టం అవుతుంది అన్నది ఇంట్లో వాళ్ళ ఒత్తిడిగా చంద్రబాబు మీద ఉంది అని అంటున్నారు.కేటీఆర్ ని ఉదాహరణ చూపించి మరీ చంద్రబాబు మీద మొత్తం కుటుంబం ఒత్తిడి పెంచుతోంది అని అంటున్నారు. కేటీఆర్ ని కేసీఆర్ తన పదవీ కాలం మధ్యలో సీఎం ని చేయలేకపోయారు. దాంతో ఇపుడు పార్టీ ఏకంగా అధికారానికి దూరం అయింది. మరో అయిదేళ్ల పాటు బీఆర్ ఎస్ అస్తిత్వ పోరాటం చేయాలి. అదే చేతిలో అధికారం ఉన్నపుడే సీఎం గా చేసి ప్రమోట్ చేస్తే ఒక స్థాయి ఉన్న నేతగా కొత్త లుక్ లో జనంలోకి వెళ్ళడానికి లోకేష్ కి అవకాశం ఉంటుంది అన్నది ఫ్యామిలీ మెంబర్స్ మాటగా ఉంది అని అంటున్నారు.చంద్రబాబు వయసు రీత్యా ఆయన మరో ఎన్నికల దాకా ఇంత దూకుడుగా పార్టీని నడపలేరు అని అందువల్ల లోకేష్ కి ఇప్పటి నుంచే ముందు పెట్టి సీఎం హోదాతో ఆయనను ఉంచితే కచ్చితంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని మరో నలభై ఏళ్ల పాటు తిరుగులేని శక్తిగా పార్టీ ఉంటుంది అని అంటున్నారు.ఇక చంద్రబాబు 45 ఏళ్ల వయసులో ఉమ్మడి ఏపీకి సీఎం అయ్యారు. లోకేష్ విషయం తీసుకుంటే ఆయనకు కనుక చాన్స్ వస్తే అంతకంటే తక్కువ వయసులోనే సీఎం కాగలరని అంటున్నారు. బాబు మూడు దశాబ్దాలుగా పాటీని సీఎం అయ్యాక మోశారు. లోకేష్ సైతం అంతకు మరింత కాలం పార్టీని ముందుకు నడిపించే శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటారని ఆ విధంగా చేయడమే బెస్ట్ అని ఫ్యామిలీ నుంచి ఒత్తిడి వస్తోందిట.మొత్తానికి చూస్తే లోకేష్ కి సీఎం యోగం ఉందా లేదా అన్నది బాబు ఆలోచనలు ఆయన వ్యూహాలు బట్టే తెలుస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైనా బాబు తలచుకుంటే కనుక కూటమి పక్షాలను సైతం ఒప్పించి చినబాబుకు పట్టాభిషేకం చేయగలరు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# కుప్పంలోనూ ఫ్యానే... ఫలితాలపై సజ్జల సంచలన వ్యాఖ్యలు!



**అమరావతి మే 17 ,(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీలో పోలింగ్ ముగిసిన రెండు మూడు రోజుల పాటి కూటమి అధికారంలోకి రాబోతుందంటూ ఒక వర్గం మీడియాలో రకరకాల విశ్లేషణలు తెరపైకి రావడం, ఆ దిశగానే బెట్టింగులు జరుగుతున్నాయనే కథనాలు రావడం తెలిసిందే. అయితే... గత 24 గంటలుగా మాత్రం ఒక్కసారిగా చర్చలు మారిపోయాయి. ఏపీలో రాబోయేది మళ్లీ వైఎస్ జగన్ ప్రభుత్వమే అనే కామెంట్లు తెరపైకి వచ్చాయి!ఈ సమయంలో గత ఎన్నికల్లో గెలిచిన సీట్ల కంటే ఎక్కువగా గెలవడమే కాదు.. వైసీపీ గెలిచే స్థానాల్లో కుప్పం కూడా ఉండబోతోంది అంటూ వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... ఓటింగ్ సరళిని చూసి ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనుకోవద్దని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ అబ్జర్వర్ గా వచ్చిన వ్యక్తి అధికారులను, పోలీసులను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ప్రస్తుతం పాలన ఈసీ పరిధిలో ఉండటంతో.. టీడీపీ తన ఏజెంట్లను నియమించుకుందని.. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికారంలోకి రావాలనేది చంద్రబాబు నైజం అని ఈ సందర్భంగా సజ్జల దుయ్యబట్టారు. పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రాను మారిస్తే.. అంతా దారిలోకి వస్తుందని అన్నారు.ఇదే క్రమంలో... చంద్రబాబుకు ఆయన మీద ఆయనకే నమ్మకం లేదని.. ఆయన పూర్తిగా నెగిటివ్ క్యాంపెన్ నే నమ్ముకున్నారని.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై అర్థంలేని ఆరోపణలు చేశారని దుయ్యబట్టిన సజ్జల... చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదని పేర్కొన్నారు. మరోపక్క సీఎం వైఎస్ జగన్ ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లిందని చెప్పిన సజ్జల... కుప్పంలోనూ వైసీపీ గెలవబోతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన సజ్జల... మళ్లీ అధికారంలోకి వస్తున్నామని.. సాంప్రదాయ ఓటు బ్యాంక్ మొత్తం తమవైపే ఉందని తెలిపారు. అయితే... తమకు కాన్ఫిడెన్స్ మాత్రమే ఉంది తప్ప ఓవర్ కాన్ఫిడెన్స్ లేదని చెప్పిన సజ్జల... ప్రజలు ఓటింగ్ లో పాల్గొన్న తీరు చూస్తుంటే మళ్ళీ విజయం సాధిస్తామని అన్నారు.ప్రధానంగా... వాళ్లిచ్చిన హామీలను కూడా చంద్రబాబు సరిగా ప్రచారం చేసుకోలేకపోయారని ఎద్దేవా చేసిన ఆయన.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను, జగన్ ను విమర్శించడంతోనే చంద్రబాబు ఎన్నికల ప్రచారం ముగిసిందని.. కేవలం జగన్ ని విమర్శించడం వల్ల లబ్ది పొందే ప్రయత్నం మాత్రమే చేశారని అన్నారు. అయితే... ప్రజలు మాత్రం వైసీపీని సొంతం చేసుకున్నారని తెలిపారు. ఇక పోలింగ్ అనంతరం జరుగుతున్న దాడులపై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి... తాడిపత్రి పెద్దారెడ్డి ఇంట్లో సీసీ కెమెరాలను పోలీసులే ధ్వంసం చేయడం దుర్మార్గం అని మండిపడ్డారు. అవసాన దశలో కూడా చంద్రబాబు పద్దతి మారలేదని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై చేసిన తప్పుడు ప్రచారం ఫలితం చంద్రబాబుకు జూన్ 4వ తేదీన తెలుస్తుందని అన్నారు.

# గుడివాడ నాటక రంగం గర్వించే గొప్ప ఫలితం ఇప్పుడు రంగస్థల రంగంలో గంతులు వేస్తోంది.







అనాదిగా నాటక రంగ పునాదిగా...జనాల నోళ్ళలో నానిన గుడివాడ నాటకరంగం మళ్ళీ గుండెబలంతో జెండా లేపింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగిన జాతీయ స్థాయి పరుచూరి రఘుబాబు స్మారక నాటక పరిషత్ పోటీలలో ఉత్తమ నటుడు అవార్డును, ఉత్తమ సహాయ నటి అవార్డును గెలుచుకుని విజయహారతులతో గుడివాడ గడ్డపై అడుగుపెట్టింది. ఈ ఘనతను సాధించిన నాటక సంస్థ కృష్ణా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్. నాటకం పేరు లినాన్నా నేనే గెలిచాను". రచన, దర్శకత్వం పట్టుమని పాతికేళ్ళు కూడా నిండని పెద్దిబోయిన కృష్ణ హితేషు. ఉత్తమ నటుడు బహుమతి సాధించి గుడివాడ చరిత్రను పునీతం చేసిన నటుడు " నవరస నటనా శూర" శీరం శ్రీనివాసరావు. అతడు మంచి మెలోడీ గాయకుడు, మిమిక్రీ కళాకారుడు, మైమ్ ఆర్టిస్ట్ కూడా. అంతేకాదు.. శీరం శ్రీనివాస్ ప్రభుత్వ సైన్స్ ఉపాధ్యాయులు. ఇదే నాటకానికి ఉత్తమ సహాయ నటి పురస్కారం అందిపుచ్చుకున్న నటీమణి శ్రీమతి వై భవానీ సహజ నటి. వీరి విజయానికి గుర్తుగా సినీ రచయితలైన పరుచూరి బ్రదర్స్ ప్రముఖ నటులు మురళీమోహన్, విప్లవ నటుడు నారాయణమూర్తి, తదితరుల సమక్షంలో వెండి పళ్ళెం గ్లాసు, వెండి గ్లాసు జ్ఞాపికలు అందచేశారు. నాన్నా నేనే గెలిచాను నాటికలో నరహరిశెట్టి ప్రసాద్ గారిది ఓడిపోయిన తండ్రి పాత్ర. మోసంతో కొడుకు శీరం శ్రీనివాస్ ఆస్తి మొత్తం తీసేసుకుని, నీకు ఇంట్లో ఫుడ్ పెట్టాలంటే ఏదో ఉద్యోగం చేయాల్సిందే అని నోటి దగ్గర కూడు కూడా లాగేస్తాడు. కోడలు భవానీ మంచిదైనా భర్తకు ఎదురాడలేక మౌనం వహిస్తుంది. విరక్తి చెంది తండ్రి ఇల్లు విడిచి అనాథగా కాశీ వెళ్ళిపోతాడు. అక్కడ తిండి లేక పడిపోతే తోటి సాధువులు సన్యాసులు సాకి ప్రేమ పంచుతారు. కొడుకు కనీసం వెదకడు. అలాంటి కొడుకుకు బుద్ధి చెబుదామని తోటి సాధువులు అంటారు. కానీ ఓ యాక్సిడెంట్లో అంతా చనిపోతారు. నాటకంలో నాటకం రక్తి కట్టేది ఈ తండ్రి ఆత్మ కొడుకు శీరం శ్రీనివాస్ కు మాత్రమే కనిపించి మాట్లాడుతుంది. స్నేహితుడైన మరో సాధువు ఆత్మ కూడా తోడుగా కనిపిస్తుంది. తండ్రిని మోసగించిన కొడుకు శీరం మధ్య వయస్సు వాడై స్థితిమంతుడు కూడా అవుతాడు. కోడలికి నోరు వచ్చి భర్తను లెక్కచేయనంతగా కొడుకు హితేష్ ను నమ్ముతుంది. ఇప్పుడు తనలా తన కొడుకు తనను ఎక్కడ మోసం చేస్తాడో నని తన తండ్రిని ముంచిన తన చరిత్ర తననే ఎక్కడ ముంచుతుందో అని శీరం ఉలిక్కిపడుతూ భార్య చేత తిట్లు తింటూ, ఇంకోవైపు తండ్రి అతని స్నేహితుల ఆత్మలు కనిపించి బెదిరించే విచిత్రమైన పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ భయంతోనే కొడుకు ప్రేమించిన అమ్మాయితో పెళ్ళికి కూడా ఒప్పుకోడు. కోటీశ్వరుడు అయిన ఆ అమ్మాయి తండ్రి వస్తాడు. ఇల్లరికం ఉండాలని కాబోయే అల్లుడిని బెదిరిస్తాడు. ఆ కాబోయే వియ్యంకుడు శీరం ను కూడా నా ముందు నువ్వెంత అని తీసిపడేస్తాడు. భార్య కూడా ఒప్పుకోమని అంటుంది. కోడలుగా కాబోయే అమ్మాయి ఇంటికి వచ్చేసి నెమ్మదిగా కలిసిపోతుంది. ఇక తన మాట చెల్లదని శీరం సగం చచ్చిపోతే... ఆత్మ రూపంలో ఉన్న తండ్రి, స్నేహితుడు రాబోయే సన్నివేశాలు ముందుగానే చెప్పి భయపెట్టేస్తూ మిగిలిన సగం కూడా చంపేస్తూ వినోదం పుట్టిస్తారు. కోటీశ్వరులైన కాబోయే మామగారిని ధైర్యంగా ఎదిరించి ఇల్లరికం రానని కొడుకు హితేష్ తెగేసి చెప్పేయడంతో కథ మలుపు తిరిగింది. కోడలు కూడా తన తండ్రికి ఈ ఇల్లు వదిలి రాను అని తెగేసి చెబుతుంది. ఇక భయపడుతున్న తండ్రి శీరంతో నిన్ను వదిలి నేను ఎక్కడికి వెళ్ళను నాన్నా..అంటూ కొడుకు హితేష్ గట్టిగా నిలబడటంతో తనలా తన కొడుకు తండ్రిని మోసగించి వదిలించుకోకుండా అండగా ఉండటంతో... నాన్నా నేనే గెలిచాను అంటూ శీరం చూపించిన వైవిధ్య నటన అమోఘం. నిన్ను హెచ్చరించి గెలిపించడానికేరా నేను వచ్చింది... కొడుకు ఎంత దుర్మార్గుడైనా తండ్రి భరిస్తాడురా అంటూ నరహరిశెట్టి ఆత్మ పాత్ర నిష్క్రమణ జరిగే సన్నివేశం అందరినీ కదిలిస్తుంది. కుటుంబంలో మానవ సంబంధాల మనుగడ నాటకానికి ఇతివృత్తం. స్నేహితుడు పాత్రలో మట్టా రాజా హావభావాలు అద్భుతం. పరుచూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో పరుచూరి రఘుబాబు స్మారక నాటక పరిషత్ జాతీయ స్థాయి పోటీలలో ఈ నాటిక ఏప్రిల్ 26 న హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో ప్రదర్శనకు ఎంపికైంది. ఎంపిక కావడమే గ్రేట్ అనుకోగా... నవరసాలు నిండిన కొడుకు పాత్రతో జాతీయ నాటక పోటీలలో ఉత్తమ నటుడు పురస్కారం శీరం శ్రీనివాస్ గెలుచుకోవడం, ఉత్తమ సహాయ నటి పురస్కారం శ్రీమతి వై భవానీ గెలుచుకోవడం గుడివాడ ప్రతిష్టను నిలిపింది. నాటకాన్ని రచించి దర్శకత్వం వహించి, గెలిపించిన కొడుకుగా కూడా నటించిన పెద్దిబోయిన కృష్ణ హితేషుకు అభినందనలు ??. కొడుకుకు అన్ని విధాలా అండగా నిలిచిన తండ్రి పి.వి. సత్యనారాయణ ను వర్ణించడానికి మాటలు చాలవు.

**-డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది), రచయిత.**
**నాటక విజ్ఞాన సర్వస్వం ,తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.**

# ఎస్.బి.ఆర్ పురంలో చిన్నారులకు నివాళులర్పించిన మంత్రి ఆర్.కె.రోజా



● బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**చిత్తూరు,మే 17 (వార్తాప్రభ) :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె రోజా వడమాలపేట మండలం ఎస్.బి.ఆర్ పురం గ్రామంలో చెరువులో నీట మునిగి మృతి చెందిన ముగ్గురు చిన్నారులకు శుక్రవారం మధ్యాహ్నం నివాళులు అర్పించారు. ఎస్.బి.ఆర్ పురం గ్రామానికి చెందిన డాక్టర్ బాబు విజయశాంతిల కుమార్తెలు ఉషిక, చరిత, రిషికలు స్థానిక శివాలయంలో పూజ కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ఆర్.కే రోజా చిన్నారుల మృతదేహాలకు పుష్పమాలతో నివాళులర్పించారు. బాధిత తల్లిదండ్రులు డాక్టర్ బాబు, విజయ దంపతులను పరామర్శించారు. డాక్టర్ బాబు కుటుంబానికి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడానికి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కోరారు.

**ముగ్గురు చిన్నారుల మృతితో చలించిన మంత్రి ఆర్.కే.రోజా**

ఎస్.బి.ఆర్ పురం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారుల మృతితో శోక సముద్రమైన ప్రజానీకానికి చూసి మంత్రి ఆర్.కే.రోజా చలించిపోయారు. ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు ఒకేసారి మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎవరికి ఇలాంటి క్షోభ కలగరాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్య చైతన్యశీలి గుత్తా హరి

● గుత్తా హరి బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు



**అనంతపురము,మే 17 (వార్తాప్రభ) :** నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ సిఇఓ గుత్తా హరి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, ఫౌండేషన్ ముఖ్య సలహాదారు గొర్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రి వద్ద పండ్లు పంపిణీ చేశారు. పలు కాలనీల్లో పచ్చదనం - పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకుమార్, హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి, హైకోర్టు న్యాయవాది సాకే నరేష్, ప్రముఖ కవురు డా. జూటూరి షరీఫ్, షేక్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గుత్తా హరి సేవలను ప్రశంసించారు. నల్లని రాజేశ్వరి ఫౌండేషన్ సిఇఓగా, ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, ఎపి రాష్ట్ర అధ్యక్షులుగా, సాహిత్య భారతి అధ్యక్షుడిగా ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త గుత్తా హరిసర్వోత్తమ నాయుడు విశేష సేవలందిస్తున్నారని వివరించారు. అంకితభావంతో నిరంతర కృషి కొనసాగిస్తున్న గుత్తా హరిసర్వోత్తమ నాయుడు అంచెలంచెలుగా ఎదుగుతున్నారని చెప్పారు. జిల్లా రచయితల సంఘం (జిరసం) అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా వివిధ బాధ్యతల్లో సుదీర్ఘకాలం కొనసాగారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ (ఎపిజిపి) రాష్ట్ర సభ్యులుగా తనదైన శైలిలో సేవలందించారన్నారు. శ్రీశ్రీ కళావేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రపంచ రికార్డు సభల్లో తనవంతు భాగస్వామ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సి.ఈ.ఓ.గా, వనిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా బహుముఖ సేవలందిస్తున్నారని వివరించారు. అధికార భాషా సంఘం జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సభ్యులుగా, ఉదయ్ విద్యాసంస్థల సిఈఓగా, ఏపి చిన్న - మధ్య తరహా పత్రికల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశారన్నారు. సాహిత్య భారతి అధ్యక్షులుగా, మహాత్మా గాంధీ సేవా ట్రస్ట్ ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్నారన్నారు. గుత్తా హరి రాస్తున్న కవితలు, వ్యాసాలు పలు పత్రికలు, ప్రత్యేక సంచికల్లో ప్రచురితమవుతున్నాయన్నారు. ఆయన రచనలు, సేవలకు గుర్తింపుగా ఇప్పటికే పలు అవార్డులు, సత్కారాలు లభించాయన్నారు. 2012 జనవరిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డును అప్పటి కలెక్టర్ వి. దుర్గాదాస్ చేతులమీదుగా అందుకున్నారని చెప్పారు. శ్రీశ్రీ కళావేదిక సభల్లో పలు పురస్కారాలు, సత్కారాలు పొందారని, పలు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థలు అనేకసార్లు ఘనంగా సత్కరించాయని వివరించారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పి. రమేష్ నారాయణ, ప్రముఖ విద్యావేత్తలు నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షల సందేశం పంపించారు.

# కాబోయే క్యాబినెట్ మినిస్టర్ కి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు



**విస్సన్నపేట,మే 17 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కాబోయే క్యాబినెట్ మినిస్టర్ నల్లగట్ల స్వామి దాస్ సుధారాణి దంపతులకు ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావులు సంయుక్తంగా వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దంపతులతో పూలదండలు మార్చుకొను కార్యక్రమం నిర్వహించి అనంతరం కేకు కట్ చేయించి అందరికి పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు ప్రస్తుత వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు నాలుగు మండలాల జిల్లా పరిషత్ సభ్యులు సర్పంచులు జిల్లా నాయకులు వార్డు మెంబర్లు వీరితోపాటు విస్సన్నపేట ఎంపీటీసీ గద్దల మల్లయ్య తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి సీనియర్ నాయకులు పవన్ వెంకటేష్ సతీష్ ఆలీ గోపి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# కార్పొరేషన్ లో ట్రైనీ కలెక్టరు సమీక్ష

● కమిషనర్ సహా అధికారుల హాజరు




**కాకినాడ,మే 17 (వార్తాప్రభ) :** ట్రైనీ కలెక్టరు హెచ్.ఎస్ భావన శుక్రవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోని వివిధ విభాగాధిపతులతో సమావేశమయ్యారు.కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.శాఖల వారీగా కార్యకలాపాలను సమీక్షించారు. ట్రైనీ కలెక్టరు హోదాలో విభాగాల వారీగా ఆయా శాఖల పనితీరు,విధి విధానాలు,ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్. నాగ నరసింహారావు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎస్ఈ పి. సత్య కుమారి,స్మార్టు సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, ఈఈ మాధవి, ఎం హెచ్ వో డా.పృథ్వి చరణ్, డీసీపీ హరిదాస్ ఏసిపి నాగ శాస్త్రులు,మేనేజర్ కర్రి సత్యనారాయణ,ఏవో శిరీష్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అధికార మార్పు తథ్యం.. అక్రమార్కులకు శిక్ష ఖాయం : మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



**గుంటూరు,మే 17 (వార్తాప్రభ) :** ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి కట్టడి చేయాలని ఆదేశించందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్జీటీ ఆదేశించినా ఇసుక తవ్వకాలు ఆగడం లేదని విమర్శించారు. ఇసుకను దోచుకుని తాడేపల్లి ప్యాలెస్కు రూ. 40 వేల కోట్లు తరలిస్తున్నారని ఆరోపించారు. డీఎమ్జీ, పెద్దిరెడ్డి కనుసన్నల్లో ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు. ఇసుక దోపిడీపై దున్నపోతు మీద వర్షం పడినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. సుప్రీం హెచ్చరించిన పట్టించుకోని అధికారులు నేడు కూడా ధవళేశ్వరం వద్ద అక్రమ తవ్వకాలు చేపట్టారని మండిపడ్డారు. జగన్ రెడ్డి తాబేదారులు ఎక్కడికి పారిపోలేరని, తిన్నది నిలబెట్టి కక్కిస్తామని హెచ్చరించారు. తొత్తులుగా వ్యవహరిస్తూ దోపిడీకి సహకరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అధికార మార్పు తథ్యం. అక్రమార్కులకు జైలు శిక్ష ఖాయమని నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు.

# టిఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం

● లోక్‌సభ ఎన్నికలు టీఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం

**హైదరాబాద్,మే 17 (వార్తాప్రభ) :** పైచిలుకు బస్సులను రెండు తెలుగు రాష్ట్రాలకు ఆర్టీసీ నడిపించింది. తెలంగాణలో సుమారు 1,500 బస్సులు, ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు వెయ్యికి పైగా బస్సులను తిప్పింది. జేబీఎస్, ఎంబీబీఎస్ వంటి ప్రధాన బస్టాండ్ లతో పాటు ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపించింది. దీంతో రవాణా సంస్థకు 23 గంటల్లోనే పెద్దఎత్తున ఆదాయం సమకూరింది. పోలింగ్ రోజైన ఈ నెల 13న ఆర్టీసీ బస్సుల్లో 54 లక్షల మంది ప్రయాణించారు. తద్వారా సంస్థకి రూ.24.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ఎన్నికల తెల్లారి 54 లక్షల మంది ప్రయాణించారు. టికెట్ కొనుగోలు చేసిన వారి ద్వారా ఆదాయం రూ.15 కోట్లు సమకూరాయని అధికారులు తెలిపారు. ఇందులో మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో రూ.9 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. అయితే ఈ మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

# రోగనిరోధక శక్తిని పెంచే 4 సహజ ఆహారాలు




వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు





సీజన్లు మారుతున్న వేళ, మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టడం ముఖ్యం. మీ రోజువారీ భోజనంలో బాదం, సీజనల్ పండ్లు మరియు కూరగాయలు వంటి సహజమైన ఆహారాలను జోడించడం వల్ల అనారోగ్యాలను ఎదుర్కోవడానికి మీ శరీరానికి అవసరమైన అదనపు శక్తి లభిస్తుంది . మీ రోగనిరోధక శక్తిని పెంపొందించే ఐదు సహజ ఆహారాలు ఇక్కడ ఉన్నాయి. కాలానుగుణ ఫ్లూ మరియు అనారోగ్యాన్ని దూరంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి.

**బాదంపప్పులు:** బాదంపప్పులు కేవలం రుచికరమైనవి మాత్రమే కాదు- వాటిలో విటమిన్ ఇ, జింక్, ఫోలేట్ మరియు ఐరన్ వంటివి ఉంటాయి. రోగనిరోధక పనితీరుకు మెరుగుపరచడం లో ముఖ్యమైన పోషకాలుగా ఇవి ఉపయోగపడతాయి. పౌష్టికాహారం మెరుగ్గా తీసుకోవటం కోసం ప్రతిరోజూ కొద్దిపాటి అల్పాహారం తీసుకోండి లేదా వాటిని మీ ఉదయం అల్పాహారంతో పాటుగా తీసుకోండి.

**సిట్రస్ పండ్లు:** నారింజ, నిమ్మ, ముసాంబి మరియు ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకం-ఇన్ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా శరీరం యొక్క రక్షణ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది. ఈ పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు విటమిన్ సి తీసుకోవడం పెరుగుతుంది, మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది.

**వెల్లుల్లి:** వెల్లుల్లికి ఔషధ వినియోగం గా సుదీర్ఘ చరిత్ర ఉంది, యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ఇది ప్రసిద్ధి చెందింది, దీనిలో సహజ సిద్ధ సమ్మేళనం అల్లిసిన్ ఉంది. మీ భోజనంలో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల రుచిని జోడించడమే కాకుండా సూక్ష్మజీవులతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. రుచి మరియు ఆరోగ్యం కోసం కూరలు, సూప్‌లు, వేపుళ్ళు మరియు సాస్‌లలో ముక్కలు చేసిన వెల్లుల్లిని జోడించండి.

**ఆకు కూరలు:** బచ్చలికూర, మునగ ఆకులు, ఉసిరి ఆకులు, పుదీనా మరియు ఇతర ఆకు కూరలు రోగనిరోధక పనితీరులో కీలక పాత్ర పోషించే విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఈ ఆకుకూరల్లో విటమిన్ ఎ మరియు సి , ఫోలేట్ వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కూరలు, గ్రేవీలు, పప్పులు, సలాడ్‌లకు జోడించడం ద్వారా మీ ఆహారంలో వివిధ రకాల ఆకు కూరలను చేర్చండి, మీ ఆహారానికి పోషకాలను జోడించడం మరియు సువాసనను పెంచుతుంది.

# ఈ టిప్స్ తో వృద్ధాప్యం దూరం



ఈ ప్రపంచంలో అందరినీ వేధించే సమస్య వృద్ధాప్యం. అది మీద పడకుండా ఉండాలని, పడినా అలా కనిపించకుండా ఉండాలని తాపత్రయపడేవారు ఎందరో. నిత్యం యవ్వనంలోనే ఉండిపోవాలని ఉబలాటపడుతుంటారు. అయితే, అది సాధ్యం కాదు కాబట్టి కనీసం అలా ఉండేందుకు పడరాని పాట్లు పడుతుంటారు. వయసు పైబడుతున్న కొద్దీ చర్మం ముడతలు పడడం, ముఖం కళ కోల్పోవడం వంటివి కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. అయితే, ఈ ఏడు చిట్కాలను పాటించడం ద్వారా యవ్వనాన్ని కొంత వరకు వాయిదా వేయొచ్చు. మరి అవేంటో తెలుసుకోవాలంటే ఈ వీడియోను చివరి వరకు చూడాల్సిందే.

# అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలి : సిపిఐ డిమాండ్




**గుడివాడ,మే 17 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ నియోజకవర్గం సిపిఐ కమిటీ సమావేశం కామ్రేడ్ డి నరసింహారావు అధ్యక్షతన కార్ల స్టాండ్ దగ్గర సిపిఐ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో ము-ఖ్య అతిథులుగా పాల్గొన్న కృష్ణాజిల్లా సిపిఐ కార్యదర్శి టీ తాతయ్య మాట్లాడుతూ దేశంలో కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికులు ఏ విధమైన సంక్షేమ చట్టాలు లేకుండా చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుడివాడ నగరంలో ముఠా కార్మికులుగా పనిచేయుచున్న అసంఘటిత రంగ కార్మికులకు ఏ విధమైన సంక్షేమ పథకాలు ప్రభుత్వం ద్వారా అందకపోగా ప్రభుత్వం నుండి అనేక సమస్యలు ఎదుర్కొనుచున్నారు. ఈ నేపథ్యంలో జులై 27 28 తారీకుల్లో కృష్ణాజిల్లా 12వ ఏ ఐ టి యు సి మహాసభలు గుడివాడ నగరంలో జరగబోతున్నాయి జులై 27 తారీఖున ఏఐటి యు సి అనుబంధ కార్మిక సంఘాలు వేలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహించబోతున్నారు. రాబోయే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను కొనసాగించాలని ప్రైవేటైజేషన్ విధానాన్ని విరమించుకోవాలని విశాఖ ఉక్కు కర్మాగారం అమ్మకాన్ని ఆపేసి ప్రభుత్వ రంగ సంస్థ గానే కొనసాగించాలని దానికి అవసరమైనటువంటి ముడిసరుకు ప్రభుత్వమే సప్లై చేయాలని కృష్ణాజిల్లాలో ముఖ్య పట్టణమైన బందర్ లో వాడరేవును అభివృద్ధి చేసి కృష్ణాజిల్లాలో నిరుద్యోగులుగా ఉన్నటువంటి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అసంఘటిత రంగ కార్మికులకు వాడరేవులు ముఠాపనులు కల్పించాలని మరియు కృష్ణాజిల్లా బలమైన చేనేత కార్మిక రంగానికి పుట్టినిల్లు చేనేత కార్మికులకు జీవనోపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కూలి పనులు చేసుకుంటూ జీవనము సాగిస్తున్నారు చేనేత రంగం పూర్తిగా నష్టాల ఊబిలో నడుస్తుంది. ఈ నేపథ్యంలో చేనేత రంగంపై జీఎస్టీ ఎత్తివేయాలని చేనేత రంగం కి 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గుడివాడ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్ బాబు, సహాయ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు కె. సురేష్, డి రామకృష్ణ, ఆర్ గౌర్నాయుడు, ఎం పద్మారావు, వి సామ్సంగ్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సమాజం ప్రోత్సహించాలి

● ఠాగూర్ లైబ్రరీకి సిసి కెమేరాల అందజేత.. దాత రచయిత్రి పుట్టి నాగలక్ష్మి



**గుడివాడ,మే 17 (వార్తాప్రభ) :** విజయవాడ లోని ఠాగూర్ గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరము లో వివిధ అంశాలపై నిపుణులతో శిక్షణ ఇస్తున్నారు. గ్రంథాలయ విశిష్టతను గుర్తించి విద్యార్థినీ విద్యార్థులకు రక్షణ మరియు పుస్తకాల రక్షణ కోసము శ్రీ పుట్టి వెంకటేశ్వరరావు గారి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థము వారి కుమార్తె శ్రీమతి పుట్టి నాగలక్ష్మి గారు ఠాగూర్ గ్రంథాలయం కు నాలుగు సీసీ కెమెరాలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మా నాన్నగారి వర్ధంతి సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా ఈ సంవత్సరం టాగూర్ లైబ్రరీకి నాలుగు సీసీ కెమెరాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జీ.వి పూర్ణచంద్ర గారు మరియు గుత్తికొండ సుబ్బారావు గారు బాలా త్రిపుర సుందరి గారు పి.వి. సత్యనారాయణ, గోళ్ల నారాయణరావు మొదలగున వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థ కార్యక్రమాలను కొనియాడారు. అలాగే ఠాగూర్ గ్రంథాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గమనించారు, ప్రతిభను గమనించి చిన్నారులను ప్రోత్సహించారు. గ్రంథాలయ సౌకర్యాలకు అవసరమైన వాటిని సమకూర్చడానికి గ్రంథాలయ అభివృద్ధికి ఠాగూర్ గ్రంథాలయ అధికారిని రమాదేవి గారు నిరంతరం కృషి చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ప్రగతి ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ

● శరణ్యాప్రియదర్శిని (వెన్నెల)కు పలువురు శుభాకాంక్షలు





**గుడివాడ,మే 17 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ప్రగతి గుడివాడ ఆధ్వర్యాన స్థానిక నెహ్రూ చౌక్ సెంటరులో వరలక్ష్మి క్లాత్ షోరూం ఎదురుగా శుక్రవారం ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహించారు. అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విశ్రాంత తెలుగు శాఖాధిపతి డా|| కొడాలి సోమసుందరరావు, విజయలక్ష్మి.. ఫ్రెండ్స్ ప్రోగ్రెస్సివ్ కన్వీనర్ డిఆర్‌బి ప్రసాద్, సీతామహాలక్ష్మి దంపతుల కుమార్తె కొడాలి శరణ్య ప్రియదర్శిని (వెన్నెల) పుట్టినరోజు సందర్భంగా ఈ మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీరెట్ క్లబ్ పూర్వాధ్యక్షులు తాడిపర్తి లక్ష్మీసుజాత మాస్టర్ మిధాన్స్ సాయి కొడాలితో కలసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పుట్టిన రోజు అంటే ఆడంబరాలకు పెద్దపీట వేస్తున్న కాలంలో ఈ తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షుడు వై. రవీంద్రనాధ్, పల్లెబాట రాజా, తాడిపర్తి శ్రీనివాస్, లయన్స్ ప్రగతి నేతలు అన్నే నవీన్, ఉరిటి రామారావు, రామధేని వేణుబాబు, వై. విజయభాస్కర్, మల్లంపల్లి వెంకట్రావ్, నల్లారి శేషగిరిరావు, దొడ్డ పైడేశ్వరరావు, గజపల్లి బాలకృష్ణ, ఎం. వీరశేఖర్, పామర్తి కేశవరావు, వాసవీ క్లబ్ జిల్లా నాయకులు గాదే మోహన్‌బాబు, ఉపాధ్యాయులు మోకా మాధవరావు, పివివి భానుశంకరరావు, కొడాలి రామ్మోహనరావు, నాయీ బ్రహ్మణ సంఘ నాయకులు చుండి మహేష్, ద్రోణాదుల రామకృష్ణ, రోటరీ నేతలు ఎంవి రమణమూర్తి, గుళ్ళపల్లి కిరణ్‌బాబు, వాసవీ క్లబ్ వనితా విదర్భపురి అధ్యక్ష, కార్యదర్శులు చీదెళ్ళ లక్ష్మి, చలువాది లక్ష్మీసురేఖ, మానవత ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు పొట్లూరి వీరశేషగిరిరావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు చిన్నం గంగాధరరావు, విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు చింతలూరి సత్యనారాయణ, వసుధ బసవేశ్వరరావు తదితరులు శరణ్యకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కొడాలి సాయికృష్ణ శరణ్య ప్రియదర్శిని లు మాట్లాడుతూ తమ కుటుంబం మీద ఉన్న అభిమానంతో తమ కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మీయులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# శామ్‌కో స్పెషల్ ఆపర్చ్యూనిటీస్ ఫండ్ ప్రారంభం

SAMCO MUTUAL FUND

**విజయవాడ,మే 17 (వార్తాప్రభ) :** ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ అయిన శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్తగా స్పెషల్ ఆపర్చ్యూనిటీస్ ఫండ్ (ఎస్ ఓ ఎఫ్)ని ఆవిష్కరిస్తోంది. మార్కెట్లో అవకాశాలను గుర్తించి, అందిపుచ్చుకోవడం, ఉండాల్సిన దానికన్నా తక్కువ విలువ ఉన్న సాధనాలు లేదా అంతగా అందరికీ తెలియని అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడిని పెంచే లక్ష్యంతో ఈ విశిష్టమైన ఫండ్ డిజైన్ చేయబడింది. శామ్‌కో మ్యూచువల్ ఫండ్‌కి చెందిన స్పెషల్ ఆపర్చ్యూనిటీస్ ఫండ్ అనేది డిస్రప్షన్ అనే వ్యూహంతో రూపొందించబడింది. ఇందులో 10 విశిష్టమైన ఉప-వ్యూహాలు ఉన్నాయి. వీటిలో డిజిటైజేషన్, ఇన్‌సైడర్ మిర్రర్ ట్రేడింగ్, స్పిన్ ఆఫ్స్ & కార్పొరేట్ చర్యలు, రిఫార్మ్స్- (రెగ్యులేటరీ, గవర్నమెంట్), అండర్‌వేల్యూగా ఉన్న హోల్డింగ్ కంపెనీలు, ప్రీమియమైజేషన్, దీర్ఘకాలంలో సుస్థిరంగా ఉండే ట్రెండ్స్, ఇన్నోవేషన్ మరియు టెక్నలాజికల్ డిస్‌రప్షన్ (నవకల్పనలు, సాంకేతిక మార్పులు), ఆర్గనైజ్డ్ షిఫ్ట్ (సంఘటిత మార్పులు), న్యూ & ఎమర్జింగ్ సెక్టార్స్ (కొత్త, వర్ధమాన రంగాలు) ఉన్నాయి. భావి వృద్ధి సాధన, ఇన్వెస్టర్లకు మరింత విలువను చేకూర్చే దిశగా కొత్త పెట్టుబడి ఐడియాలను రూపొందించేందుకు, విప్లవాత్మకమైన మార్పులు మరియు ప్రత్యేక పరిస్థితుల రూపంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ మోడల్‌లోని 10 ఉప-వ్యూహాలు ఒక పద్ధతి ప్రకారం ముందుకెళ్లేందుకు తోడ్పడతాయి. సరళత్వం అనేది ఈ ఫండ్‌కి సంబంధించిన ప్రధాన ఫీచరు. వివిధ రంగాలు, థీమ్‌లవ్యాప్తంగా వర్ధమాన ట్రెండ్స్‌ను, ఎప్పటికప్పుడు మారిపోయే మార్కెట్ పరిస్థితులతో వచ్చే అవకాశాలను నిరాటంకంగా అందిపుచ్చుకునేందుకు ఇది ఉపకరిస్తుంది. "అధునాతన, విశ్వసనీయమైన ఆర్థిక పరిష్కార మార్గాలు అందించడం ద్వారా ఇన్వెస్టర్లకు సాధికారత కల్పించాలనేది శామ్‌కో మ్యూచువల్ ఫండ్ లక్ష్యం అని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# మానవతా గుడివాడ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**గుడివాడ,మే 17 (వార్తాప్రభ) :** శుక్రవారం దేవులపల్లి లక్ష్మీ నర్సింహమూర్తి కమల కుమార్ల పుత్రిక కీర్తిశేషురాలుసాయి సింధూర జ్ఞాపకార్థము ఆమె తల్లిదండ్రులు సౌజన్యంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎదుట 700 మందికి మజ్జిగ పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమం మానవత గుడివాడ ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ పోకూరి మోహన్ రావు గారు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగినది. దాత కమల కుమారి ఆద్యంతము నుండి ఈ కార్యక్రమం లో పాల్గొనగా, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ వీరశేషగిరిరావు, వైస్ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, చలువదిమోహన్ రావు, గంటా చంద్రశేఖర రావు, డైరెక్టర్ సీతారామ స్వామి, తిరుపతయ్య, బ్రహ్మయ్య, గంగాధరం, ఘంటసాల రామకృష్ణ, బి రాధాకృష్ణ, గుత్తా లక్ష్మి, నాగేశ్వర శర్మ దంపతులు వనిత విదర్భా పురి సభ్యులు, ఇతర మానవతా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# గుడివాడలో విజయం సాధించి మీకు కానుకగా ఇస్తాను..

● టిడిపి అధినేత నారా చంద్రబాబుతో గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము



**గుడివాడ,మే 17 (వార్తాప్రభ) :** గుడివాడలో విజయం సాధించి మీకు కానుకగా ఇస్తాను టిడిపి అధినేత నారా చంద్రబాబుతో.. గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లోని స్వగృహంలో చంద్రబాబును వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గుడివాడలో వేలాది మెజార్టీతో టిడిపి గెలుపు ఖాయమైందన్నారు. గుడివాడ సీటును మీకు కానుకగా ఇస్తానని చంద్రబాబుతో తెలిపానని, వెనిగండ్ల రాము ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గుడివాడ ప్రజలకు నేను ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సహకరిం చాలని చంద్రబాబుకు రాము విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా ప్రధానంగా గుడివాడ ప్రజలు త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని చంద్రబాబుకు వివరించారు. గుడివాడ ప్రజలు మనస్సులను గెలుచుకునేలా కష్టపడ్డారంటూ రామును ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు. రాబోవు ఐదేళ్లలో సరికొత్త గుడివాడను రూపొందించడంలో.. మీరు చేసే ప్రతి పనికి అండగా ఉంటానని రాముకు చంద్రబాబు భరోసా ఇచ్చారు. తనను అన్ని విధాలుగా ప్రోత్సహించి, తనలో స్ఫూర్తి నింపారంటూ చంద్రబాబుకు రాము ధన్యవాదాలు తెలియజేసారు.

# నర్సులు ఆసుపత్రులకు వెన్నుముక : సిఇవో సుబ్రహ్మణ్యం

● ఘనంగా అపోలో హాస్పిటల్స్ నర్సుస్ డే



**కాకినాడ,మే 17 (వార్తాప్రభ) :** అపోలో హాస్పిటల్ కాకినాడ వారు నర్సుస్ డే ని డీ కావెంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహిచారు. దీనికి ముఖ్య అతిథిగా అపోలో హాస్పిటల్స్ రీజినల్ ,ఇంటెర్నేట్టిన్ సీఈఓ వై. సుబ్రహ్మణ్యం విచ్చేశారు.లేడి విత్ ది లాంప్ గా పేరు గాంచిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుటిన రోజును నర్సెస్ డే గా ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ సంవత్సరం నర్సెస్ డే యొక్క నేపథ్యం ఏమనగా "మా నర్సులు మా భవిష్యత్తు",ఈ నేపథ్యని పురస్కరించుకొని అపోలో హాస్పిటల్స్ కాకినాడ వారు నర్సెస్ డే ని నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో సీఈఓ వై సుబ్రమణ్యం మాట్లాడుతూ నర్సులు హాస్పిటల్స్ కి వెన్నుముక లాంటి వారని పేర్కొన్నారు. ఏ హాస్పిటల్ లో నర్సులు ముఖ్య పాత్ర వహిస్తారని, వారు తమ మోములలో చిరునవ్వు చెదరకుండా బాధ లేదా నొప్పితో వచ్చిన వారందరికీ సేవలు అందిస్తారని పేర్కొన్నారు.నర్సులు ఒక్క రోగి హాస్పిటల్ కి రోగ నివారణ కోసం వచ్చినపుడు వారిని జాగ్రతగా చేసుకుంటూ రోగికి కావలసిన మందులు ఇవ్వడంతో పాటుగా వరుకు ఆహారం ఇవ్వడం, సమయాను కూలంగా అవసరమైనవాని చేస్తూ రోగి కోలుకోవడానికి దోహద పడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ ఐవి రమణ మాట్లాడుతూ రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధం ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవలు కూడా అంతే ముఖ్యము. ఒక రోగి నుంచి మరొక రోగి వాళ్లు ఎల్లప్పుడూ తమ సేవలను అందించే బాధ్యతను కలిగి ఉంటారు. రోగులే తమ పిల్లలుగా భావిస్తూ నర్సులు అహొరాత్రులు శ్రమిస్తారు. అటు డాక్టర్లకు,ఇటు రోగులకు వాళ్లు నిత్యం అందుబాటులో ఉండాల్సిందే. ఆస్పత్రుల్లో నర్సులు చేసే పని ఎంతో కీలకమైనది. రోగులకు సేవ అందించడానికి నర్సులు ఎంతో కృషి చేస్తారాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ డాక్టర్లు మాట్లాడుతూ నర్సులు అందరికి వారుచేసే అవిరామమైన కృషికి శ్రమకు రోగి కోలుకోవడాని దోహదపడుతోంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రంలో అపోలో హాస్పిటల్స్ రీజినల్, ఇంటర్నేషనల్ సిఇఓ వై.సుబ్రహ్మణ్యం,యూనిట్ హెడ్ ఐవి రమణ ,అన్ని విభాగాల హెడ్ ,నర్సులు, ఇతర హాస్పిటల్ సిబంధీ ఈ కార్యక్రమంలో పాల్గున్నారు.

# ఎన్టీఆర్ దేవర నుంచి 'ఫియర్ సాంగ్' రిలీజ్ కు ముహూర్తం ఖరారు




- ఎన్టీఆర్, కొరటాల కాంబోలో దేవర చిత్రం
- ఈ నెల 19న ఫియర్ సాంగ్ రిలీజ్
- అనిరుధ్ రవిచందర్ సంగీతం

జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న మాస్ చిత్రం దేవర. తాజాగా ఈ చిత్రం నుంచి అదిరిపోయే సాంగ్ విడుదల కానుంది. చిత్రబృందం ఈ పాటను ఫియర్ (భయం) సాంగ్ అని పేర్కొంటోంది. మే 19న ఈ పాట లిరికల్ వీడియో రిలీజ్ చేయనున్నారు. దీనికి సంబంధించిన 14 సెకన్ల ప్రోమోను ఎన్టీఆర్ తన సోషల్ మీడియా అకౌంట్లో పంచుకున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్న దేవర చిత్రం దసరా సీజన్ లో అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ నటిస్తోంది. శ్రీదేవి కుమార్తె జాన్వీకి తెలుగులో ఇదే ఫస్ట్ పిక్చర్. దేవర చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఫియర్ సాంగ్ టీజర్ లో అనిరుధ్ మ్యూజిక్ వింటే పాటకు తగ్గట్టే బీభత్సంగా ఉంది.

# ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నాడా.. ఇన్ స్టా స్టేటస్ కు అర్థం అదేనా?

●వరలో తన జీవితంలోకి ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారంటూ ఇన్ స్టాలో వెల్లడించిన డార్లింగ్

● ఎట్టకేలకు తమ హీరో పెళ్లి చేసుకోబోతున్నాడంటూ ఖుషీ అవుతున్న ఫ్యాన్స్ ●సోషల్ మీడియాలో వైరల్ గా మారిన హీరో ప్రభాస్ పోస్ట్




అభిమానులు డార్లింగ్ అంటూ ముద్దుగా పిలుచుకునే హీరో ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నాడట.. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా తన ఇన్ స్టా ఖాతాలో వెల్లడించారని ఫ్యాన్స్ చెబుతున్నారు. 'డార్లింగ్స్.. ఫైనల్ గా నా జీవితంలోకి అత్యంత స్పెషల్ పర్సన్ రాబోతున్నారు. వెయిట్ చెయ్యండి..' అంటూ ప్రభాస్ తన ఇన్ స్టా స్టేటస్ లో రాసుకొచ్చారు. దీంతో ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నాడని ఆయన ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఎట్టకేలకు తమ డార్లింగ్ ఓ ఇంటివాడు కాబోతున్నాడంటూ ఖుషీ అవుతున్నారు. ప్రభాస్ గతంలో ఎన్నడూ తన సినిమాల గురించి ఇలా ప్రత్యేకంగా చెప్పలేదని, ఈ న్యూస్ కచ్చితంగా పెళ్లి గురించేనని అంటున్నారు. పెళ్లి చేసుకునే విషయంపై ప్రభాస్ ను గతంలో చాలామంది అడిగినా ఆయన సూటిగా జవాబివ్వలేదు. ఏటేటా తన పెళ్లిని వాయిదా వేసుకుంటూ వస్తున్నాడు. గతంలో హీరోయిన్ అనుష్కతో ప్రేమలో ఉన్నాడని, త్వరలోనే ఇద్దరూ పెళ్లిపీటలు ఎక్కుతారని ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి ఊతమిచ్చేలా బాహుబలి సినిమా తర్వాత అనుష్క కొత్త సినిమాలకు సైన్ చేయలేదు. ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని, పెళ్లి చేసుకోవడం కోసమే కొత్త సినిమాలు అంగీకరించలేదనే వార్తలు వెలువడ్డాయి. అయితే, తామిద్దరం మంచి స్నేహితులమని ఇటు ప్రభాస్, అటు అనుష్క క్లారిటీ ఇవ్వడంతో ఈ ప్రచారానికి తెరపడింది. ఆ తర్వాత కూడా హీరోయిన్ కృతి సనన్, ప్రభాస్ ప్రేమించుకుంటున్నారని ప్రచారం జరిగింది. ఆదిపురుష్ సినిమా తర్వాత వీరిద్దరూ క్లోజ్ గా మూవ్ కావడంతో వీరి ప్రేమ నిజమేనని ఫ్యాన్స్ కూడా భావించారు. తర్వాత కొన్ని రోజులకు కృతి సనన్ వేరే వ్యక్తితో రిలేషన్ లో ఉన్న విషయం బయటకు వచ్చింది. దీంతో ప్రభాస్, కృతి సనన్ ప్రేమించుకుంటున్నారనే ప్రచారానికి తెరపడింది. ప్రభాస్ ఇన్ స్టా స్టేటస్ తో హీరో పెళ్లి గురించి మళ్లీ చర్చ జరుగుతోంది. ప్రభాస్ స్టేటస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# హైకోర్టులో పిటిషన్ వేసిన జూనియర్ ఎన్టీఆర్..

● 2003లో జూబ్లీహిల్స్ లో ఇంటి స్థలం కొనుగోలు చేసిన జూనియర్ ఎన్టీఆర్ ● 1996లోనే స్థలం యజమానులు తమ వద్ద రుణాలు తీసుకున్నారన్న బ్యాంకులు ● బ్యాంకులకు అనుకూలంగా తీర్పును వెలువరించిన ట్రైబ్యునల్



స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. తన ఇంటి స్థలం వివాదానికి సంబంధించి ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. వివరాల్లోకి వెళ్తే... జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో ఉన్న 681 చదరపు గజాల స్థలం విషయంలో వివాదం నెలకొంది. జూనియర్ ఎన్టీఆర్ చెపుతున్న వివరాల ప్రకారం... 2003లో సుంకు గీత అనే మహిళ నుంచి ఈ స్థలాన్ని ఆయన కొనుగోలు చేశారు. చట్టప్రకారం అన్ని అనుమతులను పొందిన తర్వాత ఏడాది క్రితం ఆ స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే, ఆ భూమిని ఎన్టీఆర్ కు అమ్మిన వ్యక్తులు 1996లోనే దాన్ని తమ వద్ద తనఖా పెట్టి రుణం పొందారని ఎస్బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ బ్యాంకులు డెట్ రికవరీ ట్రైబ్యునల్ ను ఆశ్రయించాయి. దీనిపై విచారణ జరిపిన ట్రైబ్యునల్ బ్యాంకులకు అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆ స్థలంపై బ్యాంకులకే హక్కులు ఉంటాయని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, తనకు స్థలాన్ని విక్రయించిన సుంకు గీతపై పోలీస్ స్టేషన్ లో జూనియర్ ఎన్టీఆర్ ఫిర్యాదు చేశారు. దీంతో, ఆమెపై కేసు నమోదయింది. మరోవైపు, ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పుపై ఎన్టీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై జస్టిస్ జె శ్రీనివాసరావు, జస్టిస్ సుజోయ్ పాల్ ధర్మాసనం నిన్న విచారణ చేపట్టింది. ట్రైబ్యునల్ ఆర్డర్ కాపీ అందుబాటులో లేకపోవడంతో... తమకు సమయం కావాలని ఎన్టీఆర్ తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. తదుపరి విచారణను వెకేషన్ బెంచ్ ముందు పోస్ట్ చేయాలని ఎన్టీఆర్ న్యాయవాది కోరగా ధర్మాసనం తిరస్కరించింది. జూన్ 6కు తదుపరి విచారణను వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను జూన్ 3లోగా అందజేయాలని ఆదేశించింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188